RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 157 పేజీలు: 08 శనివారం22నవంబర్2025

## పగలే చుక్కలు

## కనిపిస్తున్నాయా కేటీఆర్.

ప్రజా గొంతుక డెస్క్ పదేళ్లు మంత్రిగా అనుభవం ఉన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తమ కేబినెట్ తీసుకున్న నిర్ణయాలపై కెటిఆర్ ఆరోపణలు చేశారని అన్నారు.ఆధారాలు ఉంటేనే కెటిఆర్ మాట్లాడాలని సూచించారు. కెటిఆర్ కొంతమంది పేర్లు చెప్పారని, వారు ప్రభుత్వంలో లేరని అన్నారు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటామని, జూబ్లీహిల్స్ ఓటమి తర్వాత బిఆర్ఎస్ కు చుక్కలు కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. పెట్టుబడులు రావాలని, రాయితీలు కూడిన పాలసీలు తీసుకుంటామని హామి ఇచ్చారు






## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

ప్రజా గొంతుక డెస్క్ మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏడీజీ పర్సనల్ గా దేవేంద్ర సింగ్ చౌహాన్ బదిలీ అయ్యారు. అలాగే.. సీఐడీ డీఐజీగా పరిమిళా నూతన్ బదిలీ అయ్యారు. రాచకొండ క్రైమ్స్ డీసీపీగా గుణశేఖర్ బదిలీ అయ్యారు.టీజీ ట్రాన్స్ కో ఎస్పీగా శ్రీనివాస్, రాచకొండ క్రైమ్స్ డీసీపీగా గుణ శేఖర్, పోలీస్ అకాడమి డిప్యూటీ డైరెక్టర్ గా ఎమ్. చేతన, మల్కాజ్ గిరి డీసీపీగా శ్రీధర్, నాగర్ కర్నూల్ ఎస్పీగా సంగ్రమ్ సింగ్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మెహరా, నార్కోటిక్స్ ఎస్పీగా పద్మ, మహేశ్వరం డీసీపీగా నారాయణ రెడ్డి, టాస్క్ ఫోర్స్ డీసీపీగా వైభవ్ గైక్వాడ్, ములుగు ఎస్పీగా సుధీర్, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, .. తదితరులు ఉన్నారు.




## లక్షల కోట్ల విలువైన భూకుంభకోణం!

ప్రజా గొంతుక డెస్క్ 9300 ఎకరాలు, దాదాపు 4 నుంచి 5 లక్షల కోట్ల విలువైన భూకుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఒకటి కాదు రెండు కాదు హైదరాబాద్‌లో చాలా పెద్ద ఎత్తున మన దగ్గర పారిశ్రామిక వాడలు ఉన్నాయని..ఆయా యాజమాన్యాలతో రేవంత్‌రెడ్డి బంధువులు, తమ్ముళ్లు, ఆయన వెంట ఉండే ముఠా ఒప్పందాలు కుదుర్చుకొని రిజిస్ట్రేషన్ విలువలో కేవలం 30 శాతం కట్టి ఆ భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారుభూములను వేలం వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కదా అని ప్రశ్నించారు. దీనిపై చట్టపరంగా కూడా వెళ్తామని, ఈ భూములను రెగ్యులరైజ్ చేస్తే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు.



## పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్

ప్రజా గొంతుక డెస్క్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ.. పెట్టుబడులకు స్వర్గధామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ప్రజాప్రభుత్వం 2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతోందని తెలిపారు. రాష్ట్ర అర్థికాభివృద్ధికి, పెట్టుబడులకు వాతావరణ పరిస్థితులు, భౌగోళిక అంశాలతోపాటు నైపుణ్యంతో కూడిన తక్కువ ధరలకే మానవ వనరులు అందుబాటులో ఉండడం కలిసివచ్చే అంశాలన్నారు

## సంతృప్తితో నిష్క్రమిస్తున్నా



ప్రజా గొంతుక డెస్క్ పదవీ విరమణ చేయనున్న సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌కు చివరి పని దినమైన శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తనకు జరిగిన వీడ్కోలుకు కృతజ్ఞతలు చెబుతూ న్యాయవాదిగా, న్యాయమూర్తిగా నాలుగు దశాబ్దాల ప్రయాణాన్ని ముగించి పూర్తి సంతృప్తితో, న్యాయ విద్యార్థిగా సంస్థ నుంచి నిష్క్రమిస్తున్నట్టు ఆయన చెప్పారు.



## చారిత్రక నాణేల జాతీయ సదస్సు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణేల సదస్సు , సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు విడుదలకు గ్రీన్ సిగ్నల్




ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ రూ.161 కోట్ల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ చర్యతో డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ ఇలా మొత్తం 2,813 కాలేజీలు ఈ నిధులతో లాభం పొందనున్నాయి.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం22నవంబర్2025



## గంజాయి పెరటి సాగు కలకలం

పెరటి తోట మాదిరి గంజాయి మొక్కల పెంపకం. ఎండు గంజాయి దొరకక పోవడంతో విత్తనాలు కొనుక్కొని నాటిన యువకుడు. తనతోపాటు గంజాయి బానిసలకు విక్రయం. పల్కపల్లి గ్రామంలో వెలుగులోకి. మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన అచ్చంపేట మండలం మళ్లీ వార్తల్లోకి వచ్చింది. పల్కపల్లి గ్రామంలో ఓ యువకుడు తన ఇంటి పెరటిలోనే గంజాయి మొక్కలను పెంచుతున్న విషయం బయటపడటంతో స్థానికంగా కలకలం రేగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పల్కపల్లి గ్రామానికి చెందిన నాగనులు మధు అనే యువకుడు గంజాయి మత్తుకు అలవాటు పడి మార్కెట్లో అధిక ధరలు ఉన్న కారణంగా హైదరాబాద్ ప్రాంతాల నుండి విత్తనాలను కొనుగోలు చేసి రెండు సంవత్సరాలుగా తన ఇంటి పెరటిలోనే మొక్కలను సాగు చేస్తున్నాడు. తానే వినియోగించుకోవడంతో పాటు గ్రామంలో గంజాయి బానిసలకు కూడా విక్రయిస్తున్నట్లు సమాచారం.వివరాలు సరికొత్తగా తెలిసిన నేపథ్యంలో గురువారం రాత్రి అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు ఐదు కిలోల బరువుతో 18 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. రైడ్‌లో ఎస్సై సుధీర్ కుమార్, కానిస్టేబుళ్లు మహేష్, మల్లేష్, వెంకట్ నాయక్, అలాగే పంచాయతీ సెక్రటరీ బాలరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.స్థానికులు ఎక్సైజ్ శాఖపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లుగా పెరటిలోనే సాగు జరుగుతుండగా గుర్తించలేకపోవడం, జిల్లా వ్యాప్తంగా గంజాయి ఆల్ఫాజూలం వ్యాపారం బహిరంగంగా సాగుతున్నా చర్యలు లేకపోవడం పట్ల విమర్శలు గుప్పిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ మామూలు మత్తులోనే పనిచేస్తోందని పలువురు మండిపడుతున్నారు.

## చెంచుల సమస్యల పరిష్కారానికి చెంచుల చెంతకే....



నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:21 ఉదయం ఎనిమిది గంటలకే జిల్లా అధికార యంత్రాంగంతో సహా నెల్లికల్ చెంచు వాని తండా సందర్శన. తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ తమ వద్దకే వచ్చినందుకు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపిన చెంచులు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ గా ప్రజాలవద్ద నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఇంతలో నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ చెంచు వాని తండా కు చెందిన ఆదెమ్మ ఒక పిటీషన్ ను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. అందులో ప్రధానంగా తమ తండాలో ఆధార్ కార్డులు, వివిధ ధ్రువపత్రాలు లేనందున తమ తాండవాసులందరూ ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నామని, మారుమూల గిరిజన ప్రాంతంలో ఉండే తమకు ప్రభుత్వ లబ్ధి అందటం లేదని ఉంది. ఈ విషయాన్ని సావధానంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఒక చెంచు మహిళ సుదూర ప్రాంతం నుండి నల్గొండకు వచ్చి సమస్యలను చెప్పడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నేరుగా నెల్లికల్ చెంచు వాని తండాకే వెళ్లి చెంచు తండావాసుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించారు. వెంటనే నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో మాట్లాడి చెంచులు సమస్యల పరిష్కారానికి నెల్లికల్ చెంచు వాని తాండకి వెల్దామని, అందుకు సమయం కేటాయించాలని కోరారు. అందుకు ఎం ఎల్ ఏ జయవీర్ రెడ్డి అంగీకరించడంతో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకే జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో సహా శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డితో కలిసి నెల్లికల్ చెంచుతాండకి చేరుకున్నారు. ఉదయమే తమ తండా కు వచ్చిన జిల్లా కలెక్టర్, ఎం ఎల్ ఏ లను చూసి చెంచు ప్రజలు సంతోషం తో స్వాగతం పాలికారు. చెంచు వాని తాండ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సావధానంగా విన్నారు. అంతేకాక సమస్యల పరిష్కారానికి సైతం మార్గాలు సూచించారు. తమ తండాలో కొంతమందికి ఆధార్ కార్డులు లేవని, ఆధార్ కార్డులు ఉన్నవారికి అప్డేషన్ లేనందున తాము ఎలాంటి పథకాలకి అర్హులం కాకుండా పోయామని, తాగునీటి బోరు మరమ్మతు చేయించాలని, పిల్లలు ఎక్కువగా ఉన్న వారికి ప్రభుత్వం ఇస్తున్న ఆరు కేజీల బియ్యం సరిపోవడం లేదని, అంత్యోదయ అన్న యోజన కింద 32 కిలోల బియ్యం ఇవ్వాలని, కొంతమందికి రేషన్ కార్డులు లేవని, పెండింగ్లో ఉన్నాయని, కొందరికి ఉపాధి హామీ జాబ్ కార్డులు లేవని, తమ చెంచుల నుండే ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎం లాంటి వారిని నియమించాలని, ఎలాంటి నెట్ వర్క్ లేనందున అత్యవసర సమయాలలో సమాచారం చేరవేయడం కష్టంగా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో వారి శాఖల ద్వారా అమలు చేసే పథకాల గురించి ముందుగా చెంచులకు వివరించే ఏర్పాటు చేశారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, పంచాయతీరాజ్, అటవీ శాఖల ద్వారా చెంచుల కోసం అమలు చేసే పథకాలను కులంకషంగా చెంచులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేకుంటే ముఖ్యంగా ఆధార్, అప్డేషన్, కులము, పుట్టిన తేదీ ధ్రువపత్రాల వంటివి లేని కారణంగా నెల్లికల్ చెంచు వాని తాండ చెంచులు ప్రభుత్వ పథకాలను అందుకోలేకపోతున్నారని తాండకు చెందిన ఆదెమ్మ ప్రజావాణిలో తన దృష్టికి తీసుకొచ్చిందని, సమస్యల పరిష్కారానికి చెంచులు నల్గొండకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కోకూడదన్న ఉద్దేశంతో జిల్లా అధికారులందరిని తీసుకొని తానే శాసన సభ్యులతో సహా చెంచు తాండకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని దృవపత్రాలు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని, అందులో ఆధార్ ముఖ్యమని, ప్రతి పథకానికి ఆధార్ అనుసంధానం అవసరం ఉంటుందని, ముఖ్యంగా పెన్షన్లు పొందేవారు మూడు నెలలకు మించి పెన్షన్ తీసుకోకుండా ఉండకూడదని, అలాగే భూమి సాగు చేసుకుంటున్న వారు భూమిని వదిలేసి వెళ్లకుండా నిరంతరం సాగు చేసుకుంటూ ఉండాలని, అలాగే కొత్తగా అటవీ భూముల సాగు చేయొద్దని, ప్రభుత్వం అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని, చెంచులు ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సద్విని చేసుకోవాలని, చెంచుతాండలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని, ఉపాధి హామీ కింద జాబ్ కార్డులు ఇవ్వడంతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పెన్షన్లు లేనివారు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని, ఆడ శిశువుల విక్రయాలు, బాల్య వివాహాల వంటి దూరాచారాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సేవలకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళవద్దని, ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని, రోగం ముదిరాక ప్రభుత్వ ఆసుపత్రులకు రాకుండా ముందే రావాలని, తిరుమలగిరి సాగర్ లోనే డాక్టర్,గ్రామంలోనే ఆశ, అంగన్ వాడి ఉంటారని వారి సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. తాండవాసుల కోరినట్లుగా తక్షణమే కమ్యూనికేషన్ కోసం ఎయిర్టెల్, లేదా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను ఏర్పాటు చేస్తామని, తండాలో గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్రం ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబంధించి భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, తాండవాసులందరికీ శాశ్వత ఆధార్ కార్డులు ఇవ్వడమే కాకుండా, ఇదివరకే ఉన్న కార్డులలో తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు అధికారులు చెంచు తాండకే రావడం సంతోషమని, చెంచులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాగునీటి బోర్ మోటర్ మరమ్మతు చేయించాలని, అలాగే ఇతర సమస్యలన్నింటిని పరిష్కరించడంపై దృష్టి సారించాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రత్యేకించి ఆధార్, మీ-సేవ అప్డేషన్స్, ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ ఇవ్వడం వంటి సమస్యల పరిష్కారానికి అధికారులందరితో తాండకు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తండాలో 72 మంది ఆధార్ అప్డేషన్ చేయగా, 21 మందికి కొత్త ఆధార్ కార్డులను ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు ఆధార్, మీసేవ, ఇతర సేవలకు సంబంధించిన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, మండలాధికారులు, ప్రజా ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## గుండు హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు .




ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ శుక్రవారం రోజున రాఘవపట్నం గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పురోహితుల నుండి ఆశీర్వచనాలు పొందారు.దేవాలయ సందర్శనకు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై ఎంపీ కి ఘన స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధి పనులు, గ్రామ అవసరాలు, ప్రజా సమస్యలపై స్థానికులు ఎంపీ తో చర్చించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవడమే మా లక్ష్యం. ప్రజల అభ్యర్థనలు ఎప్పుడూ ప్రాధాన్యంగా పరిగణిస్తాం అని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఈ ఆంజనేయ స్వామి కి అప్పట్లో ముడుపు (కంకణం) కట్టుకున్నాం , ముడుపు చెల్లింపు కోసం స్వామి వారి దర్శనానికి రావడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. దేవాలయ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయిస్తానని ప్రకటించారు.గ్రామ ప్రజలు ఎంపీ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వం సహకారంతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు జయప్రదం చేయండి



ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడెం మండలం లెంకలపల్లి గ్రామంలో ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8 వ మహాసభల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూలి దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్యమండలి ప్రజానాట్యమండలని అన్నారు నీటికీ చలనం ఉంటేనే ఏటికి వరదొస్తుంది నిప్పున జ్వలనం ఉంటేనే గుప్పున మంటొస్తుంది అంటారు సినారే నీటికి చైతన్యం-చలనం, నిప్పుకు చైతన్యం జ్వలనం ప్రకృతికైనా సమాజానికైనా ఈ చైతన్యమే పూర్వ గమన సాధనం ఆ చైతన్యానికి ప్రతిరూపంగా 82 సంవత్సరాలు ప్రజల జీవితంలో విడదీయరాని భాగమై వ్యక్తికరించే సువిషాల మధ్యమం ప్రజానాట్యమండలి అన్నారు. అక్కడ విజ్ఞానం వికాసం వినోదం విషాదం సంతోషం సుఖం దుఃఖం సాహసం సౌందర్యం వంటి అనేక చైతన్యాలకు దర్శిస్తాడు మనిషి ఆ దర్శనం ఎంత విస్తృతమైతే ఎంత ఉన్నతమైతే చైతన్యం అంతటి ప్రవాహ వేగం అందుకుంటుంది అది నేటికీ అతి ముఖ్య సామాజిక అవసరం అని వారన్నారు, ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ జానపద కళాకారులకు తట్టి లేపేందుకు కళాకారుల్లోని చైతన్యాన్ని నింపేందుకు నైజాం నిరంకుశంతో పై పాటలతో తూటాలై పేలినజానపద మాడుగులపల్లి మండల కేంద్రంలో 2025 డిసెంబర్ డిసెంబర్ 6, 7 తేదీలలో జిల్లా ఎనిమిదవ మహాసభలు మరియు జానపద ప్రజా సంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామీణ జానపద కళాకారులు ఆటపాట పల్లె సిద్దులు, దప్పుల దరువులు, కోలాటం, బుర్రకథలు, ఒగ్గు కథలు పాటలతో సాంస్కృతిక జాతర నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు .డిసెంబర్ 6న, మొదటిరోజు వెయ్యి మందితో ప్రజాసంస్కృతిక జానపద ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు డిసెంబర్ 7న మహాసభ 500 మందితో నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు ఈ మహాసభలు విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది లిఈ కార్యక్రమంలో ప్రజానాట్యమడలి మండల కార్యదర్శి ఏర్పుల ఎల్లయ్య, ఏ ప్రభాకర్, ఏ రమేష్, సిద్ధార్థ, వంశీ, గణేష్, నాగరాజు, రాజేష్ ,చింటూ,తదితరులు పాల్గొన్నారు.




## బెంచీల పంపిణీ చేసిన ఎంపీ వంశీ కృష్ణ.

ప్రజా గొంతుక న్యూస్/ధర్మపురి/రిపోర్టర్ నూక రాందాసు ధర్మపురి నియోజకవర్గంలోని చిల్వకోడూరు గ్రామంలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంచ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పాఠశాలల్లో విద్యా సదుపాయాలను మెరుగుపర్చేందుకు లక్ష్యంగా ట్రస్ట్ తరఫున బెంచ్‌లు పంపిణీ చేయగా, స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఎంతో కీలక భూమిక పోషిస్తోంది. విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అత్యంత అవసరం” అని పేర్కొన్నారు.మా తాతగారి కాలం నుండి ఇప్పటి వరకు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దాదాపు 50,000 బెంచులు అందజేయడం మా కుటుంబానికి గర్వకారణం. భవిష్యత్తులో మరింత సేవలను విస్తృతంగా కొనసాగిస్తాము” అని తెలిపారు.దాదాపు 2,000 బోర్‌వెల్లు కూడా ప్రజల అవసరాలకు ఏర్పాటుచేసినందుకు ఆనందంగా ఉంది. కొన్ని పాఠశాలలు అత్యవసరంగా కోరిన బాత్రూం సదుపాయాల కోసం వెంటనే నిధులు కేటాయిస్తాం. ఈ పాఠశాలకు సంబంధించిన ఇతర అవసరాలపై కూడా వెంటనే చర్యలు తీసుకుంటాం. ఎంపీ లాడ్స్ నిధులు లేదా విశాఖ నుండి డీజిల్ సహాయంతో త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.




## పూర్ణచందర్ రాజు సేవలు అభినందనీయమన్న జిల్లా కలెక్టర్

ఆత్మకూరు మాజీ జెడ్.పి.టి. సభ్యులు సంఘ సేవకులు ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు జిల్లా లోని పలు ప్రాంతల్లో సీనియర్ సిటిజన్ లకు విశేష సేవలు చేసినందుకు గాను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశంలో అయనను తెలంగాణ ప్రభుత్వ వయోధికుల విభాగం నుండి జిల్లా కలెక్టర్ యం.హన్మంత రావు ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా,జిల్లా అధ్యక్షులు గా సేవలు చేసారన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా పనిచేస్తు ఆత్మకూరు సర్పంచ్ గా,జెడ్పీటీసీ గా,సింగిల్ విండో చైర్మన్ గా విశిష్ట సేవలందించారని కొనియాడారు.ఆత్మకూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు.టగ్ ఆఫ్ వార్, త్రో బాల్ జిల్లా అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ,డి.డబ్యు.ఓ వివిధ అధికారులు,ఆత్మకూరు టాస్కా అధ్యక్షులు యాస పద్మారెడ్డి,జెట్ట యాదగిరి,పర్కాల నర్సయ్య,మాద నర్సయ్య,సుల్తాన్,పురుత్తం,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వై ఆర్ జి కేర్ఆధ్వర్యంలోవైద్యశిబరం

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం నెలకొండపల్లి మండల పరిధిలోని చెరువుమాదారం పల్లె దావఖానా కార్యాలయంలో హెచ్ ఐ వి, సుఖ వ్యాధులపై గ్రామప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపెర్వైజర్ నందిని గారు మాట్లాడుతూ హెచ్ఐవీ అనేది అంటు వ్యాధి కాదని, హెచ్ ఐ వి అనేది నాలుగు రకాలుగా వస్తుంది అని అవి:-సురక్షితం కాని లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, కలుషిత సూది ఇంజక్షన్లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుండి జన్మనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని, ఆమె తెలిపారు. ఏఆర్టీ మందులు వాడుతున్న వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం రూ.4వేల పెన్షన్ ఇస్తుందని, ఎయిడ్స్ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఏటా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో, ఆశావర్కర్, ఎ యన్ ఎమ్ రోహిని ,భవాని సూపెర్వైజర్ నందిని లింక్ వర్కర్ సౌజన్య పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరరాష్ట్ర షోటకన్ కరాటే ఛాంపియన్ సాధించిన దేవరకొండ జె కె ఏ ఐ అసోసియేషన్ :కరాటే మాస్టర్ శ్రీను








ప్రజా గొంతుక నవంబర్ 21 డివిజన్ రిపోర్టర్ దేవరకొండ జిల్లా నల్గొండ అంతరరాష్ట్ర షోటకన్ ఛాంపియన్ షిప్ 2025 నిర్వహించిన షోటకన్ అసోసియేషన్ ఈ నెల 16న నకరకల్ లో నిర్వహించడం జరిగింది. పోటీలకు గాను కరాటే మాస్టర్ శ్రీను ఆధ్వర్యంలో దేవరకొండ నుం డి జె కె ఏ ఐ అసోసియేషన్ విద్యార్థులు పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా దేవరకొండ లో నిర్వహించిన అభినందన సభ లో స్థానిక %ూ×% రాజు గ్రాండ్ ఛాంపియన్ షిప్ ఫైనలిస్ట్ గా గెలుపొందిన శివరామరాజును అభినదించి కప్ ని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కరాటే వల్ల మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెరుగుతుందని విద్యార్థులు ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని నా తోడ్పాటు ఎల్లపుడు ఉంటదని అభినందించారు.ప్రథమ స్థానం గెలుపొందిన వారు సమన్వి, జెనిష, వివాంక్, సాత్విక్, నికిల్,వెన్నెల,దేవ, జయాన్ష్ వేదిక్,సారిబ,చైత్రిక ,శాన్విక, త్రిశూల్ , సాయి ప్రశాంత్, అభిష, రాజ్ కుమార్, శివ రామ రాజు, అనంత లక్ష్మీ, అక్షయ,నవాజ్,ద్వితీయ స్థానం లో... హరి దీప్ , హారణ్య ,హప్స, చరణ్, సాయి వర్ధన్ చారి, నందీశ్వర్ , దినేష్, తృతీయ స్థానంలోఅనిల్, సందీప్, అరుష్ , బినిత్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఎక్సజ్ %ూ×% నర్సింహా,సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజన్, ఆర్ కె ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ, ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయకుమార్, రాజా, కరాటే మాస్టర్స్ వెంకట్, ఆకాష్, అంజి,రఫీ, కబడ్డీ మాస్టర్ చరణ్, జగన్, రాము మరియు విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 42 శాతం బీసీ రిజర్వేషన్లను బీసీ జేఏసీ వ్యతిరేకిస్తుంది



బీసీ జేఏసీ మంచిర్యాల్ జిల్లా కో-ఆర్డినేటర్ వద్దేపల్లి మనోహర్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మందమారి శుక్రవారం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించకుండా స్థానిక ఎన్నికలు వెళితే కాంగ్రెస్ పార్టీని బీసీ ప్రజలు నమ్మరని, బీసీ జెఎసి మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ వద్దేపల్లి మనోహర్ మాట్లాడుతూ అలాగే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించడానికి డిసెంబర్ 1వ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరించాలని ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలని ప్రధాని సమయం ఇవ్వకపోతే ఇండియా కూటమి తరపున పార్లమెంటు సమావేశాలను స్తంభింపచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 17న జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నిలకు ఎన్నికలకు పోతున్నామని ప్రకటించడానికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, డిసెంబరు ఒకటవ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్ష%శీ%తో వెళ్లాలనీ పార్లమెంట్ వేదికగా కాంగ్రెస్ కేంద్రంపై పోరాడడానికి రాజకీయ కార్యచరణ ప్రకటించాలనీ ఆయన డిమాండ్ చేశారుకామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచడానికి ఢిల్లీ వేదికగా పోరాడాలని రాష్ట్రానికి అయన సూచించారు, కేంద్రంపై పోరాడకుండా స్థానిక ఎన్నికలు వెళ్తే బీసీలకు కాంగ్రెస్ దోషిగా మిగులుతుందన్నారు,బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై బీసీల తిరుగుబాటు తప్పదన్నారు ఢిల్లీ తో కాంగ్రెస్ పోరాడితే దేశంలోని బీసీల అండ కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయకుండా తప్పించుకుంటున్న బిజెపిని బీసీల దోషిగా చేసే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందన్నారు బీసీ ప్రధానిగా నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్నప్పటికీ బీసీల డిమాండ్లను ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం చాలా దురదృష్టకరమన్నారు, బిజెపికి బీసీల పై చిత్తశుద్ధి ఉంటే డిసెంబరు లో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని ఆయన డిమాండ్ చేశారు బిజెపి గత ఎన్నికలలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చి ప్రతిపక్ష నాయకుడు కూడా బిసిని చేయలేదని బీసీ రిజర్వేషన్లు సాధించడం కోసం పల్లె నుండి పట్నం దాకా బీసీలు పోరాడుతారని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదనీ, గల్లీలో తెలంగాణ ఉద్యమ తరహాలో, ఢిల్లీలో రైతు ఉద్యమ తరాలు బీసీ ఉద్యమించి విజయం సాధించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మందమర్రి నాయకులు పోలు శ్రీనివాస్,బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా మీడియా ఇంచార్జి కట్కోజుల రమణాచారి మందమర్రి బీసీ సంఘం నాయకులు తడి గొప్పల రవి రాజా పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బేరా వేణుగోపాల్ ఎండి తదితరులు పాల్గొన్నారు ఖలీల్ మడ్డి వేణుగోపాల్ యోగానంద రావు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ పండు పేదలకు ఒక వరం లాంటిది

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలె మల్లయ్య మర్రిగూడ):సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం మునుగోడు నియోజకవర్గం మర్రిగూడసీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సార్ గారి సహకారంతో మంజూరైనటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అనుచరు లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుఊరు పక్క జంగయ్య గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నం యాదయ్య పోతురాజు ఆంజనేయులు బురకలి రాములు బట్టు రవి ఎండి జావిద్ మాధ గోనిలింగస్వామి గార్లుతదితరులు పాల్గొని ఖుదా బాక్స్ పల్లి గ్రామానికి చెందిన ఐత గోని లక్ష్మయ్య గారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది మండలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సార్ గారి సహకారంతో మంజూరైనటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అనుచరు లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుఊరు పక్క జంగయ్య గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నం యాదయ్య, పోతురాజు ఆంజనేయులు, బురకలి రాములు, బట్టు రవి, ఎండి జావిద్, మాధ గోనిలింగస్వామి గార్లుతదితరులు పాల్గొని ఖుదా బాక్స్ పల్లి గ్రామానికి చెందిన ఐత గోని లక్ష్మయ్య గారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది.



## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు

వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్వెంకటాపురం,నవంబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, అబ్బాయి గూడెం గ్రామంలో, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఎగరవేసి తన వాడబలిజ సోదరీ సోదరీమణులకు మన జాతి గొప్పతనాన్ని తెలియజేయాలని ప్రతి ఒక్కరికి చెప్పారు. ఈ జెండా ఆవిష్కరణను నవంబర్ 21 శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా పండుగలాగా జరుపుకోవాలని వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ వాడబలిజ కుల సభ్యులకు పిలుపునిచ్చారు. వెంకటాపురం మండలంలో అబ్బాయిగూడెం గ్రామంలో వాడ బలిజ మత్స్యకార సంగం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తం గా ప్రతి మండల గ్రామ ప్రాంతంలో విజయవంతగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ జెండా ఆవిష్కరించే కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. శుక్రవారం మండల మరియు గ్రామలలో ఉదయం 9 గంటల సమయంలో తమ తమ ప్రాంతాలలో వాడబలిజ సేవా సంఘం జెండాలను ఎగురవేయాలని రాష్ట్ర కమిటీ సూచిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా మండల గ్రామాలలో జెండాలు ఎగురవేసి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వాడ బలిజలు ఐక్యంగా ఉండి ప్రభుత్వ పరమైన హక్కులు సాధించుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వాడబలిజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు తోట మల్లికార్జున్ రావు,మండల నాయకులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఎస్సై ఉదయ్ కుమార్



జగిత్యాల జిల్లా నవంబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఎస్సై ఉదయ్ కుమార్ పోలీస్ స్టేషన్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,ఎవరూ ఎలాంటి అసాంఘిక లేదా చట్టవ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనకూడదని, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, అక్రమ కార్యకలాపాలు లేదా అనుచిత ప్రవర్తన కనపరిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని, చట్టపరమైన కేసులు నమోదు చేయబడుతాయని రౌడీ షీటర్లను హెచ్చరించటం జరిగింది.అలాగే, సత్ప్రవర్తనతో మెలిగి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని ఎస్సై సూచించారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ పది నెలలకాలంగా కోడిగుడ్ల బిల్లు 9 10 తరగతిలో మెనూచార్జీలు ఒకటి నుంచి 8 వరకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన మెనూ చార్జీలు మరియు గౌరవ వేతనం ఆరునెల కాలంగా పెండింగ్లో ఉన్నాయని వీటిని తక్షణమే విడుదల చేసి మధ్యాహ్న భోజన కార్మికుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని రామకృష్ణ కోరారు అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూచార్జీలను పెంచాలని లేనియెడల ప్రభుత్వమే నిత్యవసర సరుకులు. కోడిగుడ్లు. కూరగాయలు . వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులను అందజేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారుఅలాగే కనీస వేతనం చట్టాన్ని అమలు చేసి నెలకు 26 వేల జీతం ఇవ్వాలని కోరారు అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఉన్నారని తక్షణమే హామీని పదివేల వేతనం ఇచ్చే ఆమెను నిలబెట్టుకోవాలని కోరారుకార్మికులకు ప్రమాద బీమా. ఈఎస్ఐ.పి ఎఫ్. పెన్షన్. తో పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా జరిగిన ధర్నాలు మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఇజ్జ గాని వెంకటమ్మ. మరియమ్మ. బండి నరసమ్మ. చిట్టెమ్మ. పద్మ. రాజ్యలక్ష్మి. టి వెంకటమ్మ. యేసు. శివ కృష్ణ. నకరికంటి నాగరాజు. తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి 52,500 రూపాయల ఆర్థిక సహాయంఅందజేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్21::మద్దూరు(దూల్మిట్ట మండలంలోని గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన ఇట్టబోయిన కృష్ణమూర్తి ఇటీవలే అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న గాగిళ్ళాపుర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, 52 వేల 500 రూపాయలను తమవంతు ఆర్థిక సహాయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు భరోసానిచ్చారు. కాగా, గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న మేమున్నామంటూ పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న వారినీ గ్రామస్తులు అభినందించారు.

## కుట్ర రాజకీయాలతో ఆరోపణలు



రచ్చబండ దగ్గర బహిరంగచర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా? బుర్ర నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులువలిగొండ నవంబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర నరసింహ మాట్లాడుతూ... కుట్ర రాజకీయాలతో నా పైన చేసిన ఆరోపణలు అవాస్తమని ఆయన అన్నారు. చిట్టేడి జనార్దన్ రెడ్డిఆరోపణల పైన రచ్చబండ దగ్గర చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా , టైం మీరన్న చెప్పండి మేమైనా చెప్తాము దేనికైనా మేము సిద్ధమే ప్రభుత్వ భూమి ఎవ్వరి ఆధీనంలో ఉన్న అధికారుల సమక్షంలో కొలతలు వేసి తేలిన వారు వెంటనే గ్రామపంచాయతీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుర్ర సుశీల నాపై చేసిన ఆరోపణలో వాస్తవం లేదన్నారు తాను నిజాయితీగా కొనుగోలు చేశానని ఆయన అన్నారు మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు మాట్లాడుతూ... సీఎన్ రెడ్డి పేద రైతుల దగ్గర కౌలుకు తీసుకున్నానని అంటున్న మాట ఎంతవరకు సమంజసమని భూస్వామికి కౌలు ఎందుకని అది కౌలు కాదని అది కబ్జా అని ఆయన అన్నారు. . కబ్జాలో ఉన్న భూమిని అధికారులు తక్షణమే విచారణ చేసి పేద రైతులకు పంచి న్యాయం చేయాలని కోరారు.భాగ్యమ్మ చేసిన ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదు అని బొలుగుల రాజు, బొలుగుల జ్యోతి విలేకరుల సమావేశంలో ఖండించారు. బోలుగుల భాగ్యమ్మ ఏకపక్షంగా బుర్ర నరసింహపై ఆరోపణ చేయడం సరైనది కాదని భాగ్యమ్మ మేము ఇరువర్గాలు కలిసి బుర్ర నరసింహ దగ్గర పాసు పుస్తకాలు పెట్టిన మాట వాస్తవమే అని కానీ ఇరు వర్గాల అంగీకారంతో పాసుబుక్కులు ఇవ్వడానికి నరసింహ సిద్ధంగా ఉన్నాడని కానీ భూమి పంచాయతీ పెండింగ్లో ఉన్నందున సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు. ఈ కార్యక్రమంలో కొడితల కరుణాకర్, బండార్ మైపాల్ రెడ్డి, పిట్టల సుధాకర్ కొప్పుల బాలరాజ్ బుర్ర మల్లేష్ బండారు చిన్న నరసింహారెడ్డి, పెంటయ్య, మర్రి ముత్యాలు, పోలేపాక నరసింహ, కసరబోయిన నరసింహ, బుర్ర శ్రీశైలం, క్యాథరి నరేష్ , చిలుకలమర్రి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం22నవంబర్2025





## రేపటి నుంచి నాగార్జున సాగర్-శ్రీశైలం మధ్య లాంచీ ప్రారంభం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:21నల్గొండ జిల్లా నాగార్జున సాగర్-శ్రీశైలం మధ్య లాంచ్ సర్వీసులు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. పెద్దలకు టికెట్ రేట్లు ఒకవైపు ప్రయాణానికి రూ. 2,000, రెండు వైపులా ప్రయాణానికైతే రూ.3,250గా టికెట్ రేట్లు ఖరారు చేశారు.పిల్లలకు(5-10) వన్ వే అయితే రూ.1,600, రెండు వైపులా ప్రయాణానికి రూ.2,600గా నిర్ణయించారు. టికెట్ బుకింగ్ కోసం %ట్రీజూం:ౕ/స్త్రీంఎ.ఱఅ/ప్ప్రశీఎవ% వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన ఎక్సలెంట్ విద్యార్థులు....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్ /21-విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం..పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో లో ఎక్సెంట్ భాష హై స్కూల్ బయ్యారంకు చెందిన విద్యార్థులు త్రీశాంత్, హేమ శ్రీ, శ్రీలేఖ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. పోటీలో గెలుపొందిన ఎక్సలెంట్ భాష హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పినపాక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే .రమణ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో ఇటువంటి చెకుముకి టాలెంట్ టెస్టులను నిర్వహించడం వలన విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించవచ్చని సూచించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ల వలన విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించవచ్చని ఈ టెస్టులు నిర్వహించిన జన విజ్ఞాన వేదిక తెలంగాణ నిర్వహుకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.చెకుముకి టాలెంట్ పోటీలలో ప్రథమ బహుమతిని పొంది తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం గర్వించే విధంగా విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారని ఎక్సలెంట్ భాష హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ప్రశంసించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు జన విజ్ఞాన వేదిక తెలంగాణ పినపాక మండల కన్వీనర్ బి రాంబాబు పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ధర్నా ను జయప్రదం చేసిన వారందరికీ అభినందనలు.




అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 21)సూర్యాపేట: తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధుడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత సామాజిక న్యాయ రథసారథి గోదావరి నది జలాల అనుసంధాన కర్త కరివిరాల కొత్తగూడెం ఎర్రజెండా ముద్దుబిడ్డ ఎంసిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ పేరు శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు సూర్యాపేట జిల్లాకు. నామకరణం చేయాలని ఈనెల 19న హైదరాబాద్ హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద. రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమాని జయప్రదం చేసిన ప్రజలందరికీ కార్యక్రమానికి సహకారాలు అందించిన వారందరికీ విప్లవ అభినందనలు తెలిపారు.



## మర్రిగూడ ఆసుపత్రిని సందర్శించినడిసిహెచ్ఎస్.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని 30 పడకల ప్రభుత్వం ఆసుపత్రిని శుక్రవారం డి సి హెచ్ ఎస్ మాతృ నాయక్ సందర్శించారు. రోగులను కలిసి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఫార్మా, సెంటర్ ఎక్స్ రే, డయాలసిస్ విభాగాలను ఆయన పరిశీలించారు. ఆస్పత్రికి అవసరమైన 2 ఆక్సి నేటర్లు,4 వీల్ చైర్ లను త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

ప్రజా గొంతుకభీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:భీమారం మండల కేంద్రంలో కార్మిక , మైనింగ్ మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచనల మేరకి సీఎంఅర్ఎఫ్ చెక్ లను లబ్ధిదారులకి అందచేయడం జరిగినదని మండల నాయకులు కొక్కుల నరేష్ అన్నారు. ఈ సందర్భంగా కొక్కుల నరేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల ఆరోగ్యో సేవల విషయంలో ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదన్నారు. మండల భీమారం కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రి , అత్యవసర సేవల నిమిత్తం 108 సేవలను మండల ప్రజలకు అందుబాటులో తెచ్చిన నాయకుడు. పేదలు కలలుకన్నా ప్రభుత్వంలో వివేక్ వెంకటస్వామి కృషి చాలా గొప్పదని మరొక్కసారి తెలపడం జరుగుతుంది. పేదల పాలిట గొప్ప వరంలా ఈ సీఎంఅర్ఎఫ్ నిధులు ఉపయోగపడుతున్నాయి. ఆపరేషన్ లు చేయించుకుని అర్జీ పెట్టుకోవడం ద్వారా ఎంతో మంది లబ్ధి పొందుతున్నారు. అలాగే భీమారం మండల కేంద్రంలోని సుమారుగా పదిహేను మంది అర్హులకి చెక్ లు అందచేయడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో ఇచ్చినా అర్జీలు ఈ ప్రభుత్వం ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని మరోమారు తెలపడం సంతోషకరం , అలాగే ఆరోగ్య సమస్యలకి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు తీసుకోవాలని మండల ప్రజలను కోరారు. ప్రభుత్వం ద్వారా వచ్చే అత్యవసర చికిత్స నిధులు ఎల్వోసీ ద్వారా వైద్యసేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో లబ్ధిదారుడు భూక్యా సాయి కిరణ్, భీమారం కాంగ్రెస్ నాయకులు బూనేని సుధాకర్, యువకులు కోట రాజేష్ , బైర్నేని లక్ష్మణ్ , సెగ్యం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణ కోసం అవగాహన

ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:మంచిర్యాల రేంజ్ పరిధి లోని భీమారం మండల కేంద్రము లో శుక్రవారం రోజునఅటవీశాఖ అధికారులు మరియు డాగ్‌స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో అడవులు మరియు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అటవీ అధికారులుమాట్లాడుతూ.. అడవుల్లో ఎవరైనా అక్రమంగా చెట్లు నరికినా, వన్య ప్రాణులకు ఉచ్చులు అమర్చిన లేదా విద్యుత్ వైర్ల ద్వారా వన్య ప్రాణులకు హాని కలిగించినా లేదా వన్య ప్రాణుల మాంసం విక్రయించడం లేదా కొనుగోలు చేసినా డాగ్ స్క్వాడ్ సాయంతో నేరస్తుల్ని సులభంగా,గుర్తిస్తామని మరియు అటవీ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి.సుధాకర్, సెక్షన్ అధికారులు రామక్రిష్ణా సర్కార్, సతీష్, రాజవ్వ మరియు బీట్ అధికారులు శివకుమార్, శ్రీకాంత్, బాణేష్, అంజిత్, అనిత తదితరులు పాల్గొనడం జరిగింది.



## గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/21 వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నందుకు పిల్లల విద్యాభ్యాసం కాస్త మెరుగుపడిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు పినపాక మండలంలోని , రామాంజనేయ పురం, దుగ్నేపల్లి గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, ముఖ్యంగా చదువులో వెనుక పడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలని, పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్-2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ ?



## మైనర్ అమ్మాయికి అబార్షన్స్ కి ప్రయత్నం చేసిన తేజ వేటర్నేటి హాస్పిటల్ నిర్వాహకుల పై కేసు నమోదు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:21మైనర్ అమ్మాయిని గర్భవతిని చేసిన మైనర్ అబ్బాయి పై కూడా కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలింపు.బాధితురాలిని సఖి సెంటర్ ఐసిడిఎస్ పర్యవేక్షణలో ఉంచినట్లు వివరాలు వెల్లడించిన నార్కట్ పల్లి సర్కిల్ సిఐ నాగరాజుస్కానింగ్ సెంటర్స్ పై డిఎంఎచ్ఓ కి విచారణకు పంపడం జరిగింది. విచారణ తరువాత చర్యలు చేపడుతం.బి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మృతుని కుటుంబానికి ఆర్థికసహాయం. 11,500 రూపాయలు అందజేసిన స్వాతి మిల్ హమాలి యూనియన్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్21::మద్దూరు(దూల్మిట్ట)::మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన ఇట్టబోయిన కృష్ణమూర్తి అనారోగ్య రీత్యా ఇటీవలే మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న స్వాతి మిల్ హమాలీ యూనియన్ వారు శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతు ఆర్థిక సహాయంగా 11,500 రూపాయలను అందజేశారు. అనంతరం కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబంలో జన్మించిన కృష్ణమూర్తి మంచి వ్యక్తి అందరితో కలిసి మెలిసి అన్నదమ్ముల్లా ఉండేవారని వారు మా నుండి దూరం అవడం బాధాకరమని, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి తెలియశారు, మరియు భవిష్యత్తులో కుటుంబానికి ఏదైనా సమస్య వస్తే స్వాతి మిల్ హమాలి యూనియన్ తరపున ఆదుకుంటామని తెలియజేశారు.




## గ్రామాల అభివృద్ధికై సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

ఎండి జహంగీర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్ )చౌటుప్పల్ మున్సిపాలిటీ సిపిఎం పార్టీ సంయుక్త సమావేశం శుక్రవారం రోజున కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎండి జహంగీర్ హాజరై మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికై సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి గత రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధికి కుంటుపడ్డాయని అన్నారు. గ్రామీణ సమస్యలపై సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు. మిగతా అన్ని పార్టీలు ఎన్నికల సందర్భంగా నే పనిచేస్తారని కమ్యూనిస్టు లు ప్రజాప్రతినిధులుగా ఉన్నటువంటి గ్రామాలు నిస్వార్ధంగా అవినీతి రైతంగా, నిబద్ధత తోటి, క్రమశిక్షణ తోటి, గ్రామాల అభివృద్ధి చేశారని అన్నారు. స్థానిక ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి జిల్లా నాయకులు ఎండి పాషా ఇంచార్జ్ రామేశ్వరి నాయకులు బండారు నరసింహ, గోపగోని లక్ష్మణ్,దండ అరుణ్ కుమార్,బత్తుల దాసు,బొడ్డు అంజిరెడ్డి,ధర్మారెడ్డి,ఐలయ్య, జంగయ్య,రాములు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మర్రిగూడ మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడెం మాల్ ప్రధాన రహదారిపై శుక్రవారం పైఅధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోఎస్సై మునగాల కృష్ణారెడ్డి తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు. మద్యం తాగి డ్రైవింగ్ చేసిన మైనర్లు వాహనాలు నడిపిన వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ కృష్ణారెడ్డి హెచ్చరించారు .ఈ తనిఖీలో సిబ్బంది అనిల్ ,కోటేష్ ,అశోక్, హుస్సేన్ పాల్గొన్నారు.

## గీతన్నల రణభేరి బహిరంగ సభ జయప్రదం చేయండి : వృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ,చండూర్):ఈనెల 28న తేదీన సూర్యాపేటలో జరిగే గీతన్నల రణబేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని వృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు అన్నారు.శుక్రవారం చండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో గీత కార్మికులతో కలిసి మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 28న సూర్యాపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని వేలాదిగా గీత కార్మికులు తరలి రావాలని ఆయన గీత కార్మికులకు పిలుపునిచ్చారు.బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘమ ని,ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్సిగ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్సిగ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్సిగ్రేషియా వెంటనే విడుదల చేయాలన్నారు.నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కొండాపురం గ్రామ అధ్యక్షులు గుణగంటి యాదయ్య, గీత సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీశైలం, కర్నాటి యాదయ్య, చంద్రమౌళి, శ్రీధర్, గిరి బ్రహ్మయ్య, అయితగొని నరసింహ , బోయపల్లి అంజయ్య, అప్పలయ్య, బిక్షం, బజారు తదితరులు పాల్గొన్నారు.

## గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ప్లస్ పైక్షేత్రంస్థాయిలోపరిశీలన






ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ ఆదిలాబాద్ జిల్లాలో సత్నల మండలం జామిని గ్రామంలో శుక్రవారం డి ప్రహాలద్ రైతు పంట సేన్ లో గంగా కావేరి సీడ్స్ వారి జీకె సూపర్ బోల్ ప్లస్ పై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. సుమారు 397 మంది రైతులు రావటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ జోనల్ మేనేజర్ అనిల్ కుమార్ సార్ రైతులతో రైతులతో మాట్లాడుతూ.గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ప్లస్ విత్తనం చెట్టు ఏపుగా పెరిగిన పక్కాన కోమ్మలు కల్గిగి వుండి పెద్ద పెద్ద కాయలతో దగ్గరి దగ్గరగా కాయలతో,అధిక సంఖ్యలో కాయలతో నిండిన వుండి ఒక కాయలో ఐదు పచ్చులతో వుండి ఒక పచ్చులలో 8 నుండి 9 గింజలు కల్గి వుండటం వల్ల అధిక బరువు రావటం జరిగిందని తెలిపారు,ఈ రకం రైతుల పత్తి తియడం సులువుగా వుంటుంది అన్నారు.ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.గత మూడు సంవత్సరాలుగా గంగా కావేరి సీడ్స్ వెయటం జరుగుతుందని రైతు తెలుపారు.ఈ సంవత్సరం 45 ఎకరాలలో 105 ప్యాకెట్లు జీ కే సూపర్ బోల్ ప్లస్ అనే విత్తనం వేయడం జరిగిందని తెలుపారు.గత సంవత్సరం నుండి నాకు మంచి దిగుబడి వస్తుంది అందుకే ఈ రకం పెట్టను,ఎలాంటి వాతావరణం తట్టు కోనె శక్తి కల్గి వుండి మంచి దిగుబడి వస్తుంది తెలుపారు.ఈ కార్యక్రమం ఎ ఎస్ ఎమ్ గాలి రవింధర్,సెల్స్ ఎగ్జిటివ్ ఎమ్ స్వామి,ఎస్ వేణుగోపాల్,ఎమ్ డి ఓ స్రావన్,సురేష్,విజెయ్, చూట్టు గ్రామంలో అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సర్వీస్ లో ఉన్న ప్రతి టీచర్ టెట్ ప్రవేశ పరీక్ష క్వాలిఫై కావాలని చెప్పడం వలన ఎన్ సి టి ఈ వారు ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దానిని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా టెట్ లో మార్పులు చేస్తూ ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ క్వాలిఫై కావాలంటూ టెట్ పరీక్ష విధానంలో కొన్ని మార్పులు చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. 23/ ఆగస్టు/ 2010 లో ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ సందర్భంలో ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ అవసరం లేదని మినహాయింపు ఇవ్వడం జరిగింది. 2010 నుండి 2024 వరకు మినహాయింపునిచ్చి, ఇప్పుడు ఐదు సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారికి తప్ప ,ప్రస్తుతము అందరూ ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ పాస్ కావాలనే నిబంధన పెట్టడం వలన ఇన్ సర్వీస్ టీచర్లలు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. టెట్ విధానములో కూడా 40% మార్కులు ఎస్సీ,ఎస్టీ వారికి , బీసీలకు 50%, ఓసీలకు 60 % శాతం మార్కులతో రెండు సంవత్సరాలలో టెట్ క్వాలిఫై అవుతేనే ఉద్యోగంలో కానీ, పదోన్నతి పొందిన ఉద్యోగంలో కానీ కొనసాగుతారని చెప్పడం జరిగింది. అంతేకాకుండా బోధిస్తున్న సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టులోని పాఠ్యాంశాలతో ప్రశ్నాపత్రాలు తయారుచేసి క్వాలిఫై కావాలనడం చాలా విడ్డూరంగా ఉంది. ఇతర ఏ డిపార్ట్మెంట్లలో లేనివిధంగా ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ క్వాలిఫై కావాలనడం శోచనీయం. పార్లమెంటులో చట్ట సవరణ చేసైనా సరే టెట్ నుండి మినహాయింపు నివ్వాలని డిమాండ్ చేశారు. టెట్ ప్రవేశ పరీక్షా రద్దు చేయాలని నిరసిస్తూ జడ్.పి.హెచ్.ఎస్ కొయ్యలగూడెం కాంప్లెక్స్ సమావేశంలో మధ్యాహ్న భోజన విరామ సమయాన చౌటుప్పల్ మండల పరిధిలోని టీచర్లు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, పి. ఎస్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మేడి యాదయ్య గారు టిఎస్యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. పరమేశం సీనియర్ టీచర్ శెట్టి. శ్రీనివాస్ వెంకటరెడ్డి బళ్ల.బాలరాజు అక్బర్ పాషా మమత మేడం జ్,రమాదేవి మేడం ఉమా మేడం తదితర టీచర్లందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## మొదటిరోజు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ విజయవంతం

గండీడ్ నవంబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని 50 శాతం ప్రైమరీ స్కూల్ టీచర్స్ కు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. మీటింగ్లో భాగంగా స్థానిక ఎంఈఓ రుద్రారం జనార్ధన్ మాట్లాడుతూ ప్రాథమిక దశ విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు కచ్చితంగా రావాలని మరియు ఎఫ్.ఎల్.ఎన్ ఇంప్లిమెంటేషన్ చేయాలని మాట్లాడారు.పాఠశాలల వారిగా సమ్మేటివ్ అసెస్మెంట్ వన్ ఫలితాల గురించి ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది. అదేవిధంగా ఏ ఎక్స్ ఎల్ కంప్యూటర్ ఆధారిత బోధన గురించి వచ్చే ఫలితాల గురించి ఏ ఎక్స్ ఎల్ అమలు అవుతున్న పాఠశాల ఉపాధ్యాయుల నుండి మాట్లాడించడం జరిగింది.తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ గురించి కూడా చర్చించారు.ఈకార్యక్రమంలో. ఎంఈఓ రుద్రారం జనార్ధన్, సల్కర్ పేట్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ విజయ లక్ష్మి, వెన్న చేడ్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రవి బాబు, ఆర్.పి సంజీవ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.కిషన్ ఎల్.సేవియా, అంగడి అరుణదేవి,మంజుల, భారతి, పి.ఆర్.టి.యు టిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టి.పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సిపిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, టిజియుఎస్ మండల అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మిగతా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు అపర్ణ , వసంత పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెకుముకి టాలెంట్టెస్ట్

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు
ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తల్లాడలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పినపాక మొదటి స్థానం పొందగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బిల్లుపాడు ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అన్నారుగూడెం తృతీయ స్థానం సాధించాయి.ప్రైవేట్ పాఠశాలల విభాగంలో బాలభారతి విద్యాలయం ప్రథమ స్థానం లో నిలిచింది.ప్రథమ స్థానం సాధించిన పినపాక పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీ కొండ నరసింహా రావు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం22నవంబర్2025

# రాజపేట తండాకు స్మశాన వాటిక స్థలం కేటాయించండి.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోవడం మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల పరిధిలోని నూతన గ్రామపంచాయతీ రాజుపేట తండాకు ముందుగా స్మశాన వాటిక స్థలం కేటాయించిన తర్వాతనే గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీవో మునయ్యకు విన్నవించారు. గ్రామస్తుల నిర్ణయం ప్రకారం స్మశాన వాటిక స్థలం కోసం తహసిల్దార్ కు పై అధికారులకు నివేదికను అందిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు .కార్యక్రమంలో కార్యదర్శి మౌనిక పాల్గొన్నారు.

# అవనగంటి మల్లయ్య ఐదవ వర్ధంతి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ అవనగంటి మల్లయ్య ఐదవ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ మల్లయ్య పార్టీకి చిన్ననాటి నుంచి అనేక సేవలు అందించి పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ముందుండి కార్యక్రమాలని విజయవంతం చేసేవారు ఏ పార్టీ సభ్యునికి ఆపద వచ్చిన ఇతరులకు వచ్చిన వారు ముందుండి వారికి సహాయం అందించేవారు వారి కుటుంబాన్ని పట్టించుకోకుండా పార్టీకి సేవలు చేసి రోడ్డు ప్రమాదంలో వారు మృతి చెంది పార్టీకి తీరని లోటు వారి కుటుంబం కూడా పార్టీ ఎల్లవేళలా వారికి అండదండలుగా ఉంటామని మాట్లాడారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మండల కార్యదర్శివర్గ సభ్యులు చింతల సుదర్శన్ మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ కొండే శ్రీశైలం శాఖసహాయ కార్యదర్శి నరసింహ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఎలక రాజు యాదగిరి జూపల్లి బాలరాజు పారిజాత కుటుంబ సభ్యులు యాదమ్మ కూతురులు కుమారుడు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన చిలుపురం రవి



ప్రజా గొంతుక న్యూస్/లింగాల గణపురం మండలం /తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్ ..లింగాల గణపురం మండలం చీటూరు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల గతంలో శిథిలమైన భవనాన్ని కూల్చివెయ్యగా ఏర్పడిన భవన వ్యర్థాలను తొలగించుటకు అదే గ్రామానికి చెందిన యువకుడు చిలుపురం రవి ముందుకు వచ్చి డోజర్ ట్రాక్టర్లను ఏర్పాటు చేసి సుమారు 25 ట్రాక్టర్ల శిథిల భవన వ్యర్థాలను పాఠశాల ఆవరణము నుంచి తొలగించడం జరిగింది.వ్యయ ప్రయాసాలకు ఓర్చి శ్రమించిన చిలుపురం రవి మరియు వారికి సహకరించిన గ్రామస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జి.మంజుల మరియు ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల విద్యార్థులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు చిలుపురం రవిని అభినందించారు.

# "జై శ్రీరామ్" నినాదంపై 18 ఏళ్ల క్రితం పెట్టిన కేసు కొట్టివేత



షాద్‌నగర్ కోర్టు తీర్పుతో బీజేపీ నేతలకు విముక్తిదేశభక్తి నినాదాలపై కేసు వేట అన్యాయమని న్యాయమూర్తి తేల్చి చెప్పారుషాద్ నగర్, నవంబర్ 21 (ప్రజా గొంతుక): "భారత్ మాతా కీ జై... జై శ్రీరామ్" అంటూ దేశభక్తి నినాదాలు చేశారనే ఆరోపణతో 2008 డిసెంబర్ 6న రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో బీజేపీ నాయకులపై పోలీసులు నమోదు చేసిన కేసును సరిగ్గా 18 సంవత్సరాల తర్వాత షాద్‌నగర్ కోర్టు పూర్తిగా కొట్టివేసింది.శుక్రవారం నాడు న్యాయమూర్తి వెల్లడించిన తీర్పుతో 16 మంది నిందితుల్లో 14 మంది కోర్టులో హాజరై నిర్దోషులుగా బయటపడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు భావోద్వేగానికి లోనయ్యారు.కేసులో నిందితులుగా ఉన్నవారిలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పి.కృష్ణా రెడ్డి, నందిగాం వెంకటేష్, అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్తా, నరసింహ గౌడ్, బాల్వంతు రెడ్డి, వెంకటేష్ దివిటి, రాఘవులు, వెంకటేష్ యాదవ్, కుమార్, శ్రీరామ్ యాదవ్, కొండల్ రెడ్డి, వీర ఆంజనేయులు రెడ్డి తదితరులు ఉన్నారు.ఈ దీర్ఘ న్యాయ పోరాటంలో మరణించిన మాజీ మహిళా నాయకురాలు వనంఝాన్సీ, ఖాజాన్న గౌడ్‌లను నాయకులు కన్నీటి పర్యంతంగా స్మరించుకున్నారు. అడ్వకేట్లు మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మురళి ఈ కేసును నిబద్ధతతో నడిపించారు."మా గొంతుకలను నొక్కలేరు"తీర్పు అనంతరం స్థానిక బీజేపీ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. "దేశభక్తి నినాదాలపై తప్పుడు కేసులు పెట్టి ప్రజల జాతీయ భావాన్ని అణచలేరు. ప్రభుత్వాలు మారవచ్చు... కానీ భారత్ మాత పట్ల మా నిబద్ధత ఎప్పటికీ తగ్గదు" అని ధీమా వ్యాఖ్యానించారు.18 ఏళ్లుగా వేలాడుతూ వచ్చిన ఈ కేసు కొట్టివేయడంతో బీజేపీ శ్రేణుల్లో సంబరాలు వాతావరణం నెలకొంది.



# అధర్మంపై ధర్మం గెలుపు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం కందుకూర్ మండలాల సొసైటీ చైర్మన్ లను కొనసాగించాలని హైకోర్టు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... లోకల్ బాడీ ఎలక్షన్ల విజయానికి సంకేతకంగా ఒక నెల ముందే విజయ అందుకున్న పి ఎస్ సి ఎస్ చైర్మన్ లను న్యాయస్థానంపై మరింత నమ్మకం పెరిగిందని అధర్మంపై ధర్మం గెలిచిందని కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా మహేశ్వరం మరియు కందుకూరు మండలాల సొసైటీ చైర్మన్ లను తొలగించి అడ్డదారిన జీవో లతో ఎన్నుకున్న వాళ్లని తక్షణమే తొలగించి పాత చైర్మన్ లను నియమించాలని హైకోర్టు స్పష్టం చేసింది మహేశ్వరం మండల కేంద్రంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తో పాటు వైస్ చైర్మన్ వెంకటరెడ్డి మరియు డైరెక్టర్లను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో.. మహేశ్వరం మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేశారు

# ముదిరాజుల రాజకీయ ఎదుగుదల

## కోసం ఐక్యత అవసరం - ఎమ్మెల్యే వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అచ్చంపేటలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ముదిరాజుల అభివృద్ధికి రాజకీయ చైతన్యం కీలకమని పిలుపునిచ్చారు. ఉదయం నుంచి సమావేశ స్థలంలో మత్స్యకారుల సందడి కనిపించింది. సంఘం తాలూకా అధ్యక్షుడు నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో ఎమ్మెల్యే ముదిరాజ్ భావన పునర్నిర్మాణానికి 25 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. అనంతరం మత్స్యకారుల భారీ ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల్లో సాగింది.సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా చూస్తోందని, నియోజకవర్గంలోని 249 చెరువులన్నింటిలో చేప పిల్లల వదిలివేతకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మత్స్యకారులు దళారుల మాటలు నమ్మి మోసపోకుండా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అచ్చంపేటలో ఫిషరీస్ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని, అలాగే శ్రీశైలం ప్రాజెక్టులో స్థానిక మత్స్యకారులకు చేపలు పట్టేందుకు అనుమతి కల్పించాలని ప్రభుత్వ స్థాయిలో ప్రాతినిధ్యం వహించనున్నట్లు స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ వెంకటయ్య ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, జేఏసీ జిల్లా చైర్మన్ నిరంజన్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశన్న యాదవ్, తాలూకా ప్రధాన కార్యదర్శి పదిర బాలరాజు, మాజీ ఎంపీపీ పర్వతాలు, జిల్లా డైరెక్టర్ వెంకటయ్యతో పాటు పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.




# పటాన్‌చెరు సీనియర్ జర్నలిస్ట్ గిరి

## ప్రసాద్ నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 21 పటాన్‌చెరు సీనియర్ జర్నలిస్ట్ గిరి ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందడంతో స్థానిక జర్నలిస్టు వర్గంలో తీవ్ర విషాదం నెలకొంది ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించిన సంస్మరణ సభకు డి ఎస్ పి ప్రభాకర్ పటాన్చెరు సిఐ వినాయక రెడ్డి మరియు ప్రిథ్వీరాజ్ హాజరై గిరి ప్రసాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ గిరి ప్రసాద్ నిజాలను వెలుగులోకి తేవడంలో ఆయన చూపిన ధైర్యం సత్యనిష్ఠ జర్నలిజానికి నిదర్శనం పటాన్‌చెరులో సామాజిక సమస్యలు స్థానిక ప్రజల కష్టాలు ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక అంశాలను నిరంతరం ఆవిష్కరించి పరిష్కార దిశగా నడిపారు ఆయన అకాల మరణం పటాన్‌చెరు జర్నలిస్టు వర్గానికి తీరని నష్టం అని పేర్కొన్నారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని హృదయపూర్వకంగా నివాళులు అర్పించారు



# హైదరాబాద్ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలకు మా మహేశ్వరంనియోజకవర్గ భూములు ఎందుకు - శ్రీరాములు అందెల

సబిత ఇంద్రారెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం మహేశ్వరం నియోజకవర్గాన్ని మరో పాతబస్తీగా చేస్తున్నారు - శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో50 ఎకరాల భూభాగంలో హైదరాబాద్ జిల్లాకు చెందిన మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణం చేస్తున్నారని తెలిసి ఆ ప్రాంతాన్ని ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మొదటిగా ఆ ప్రాంతంలో ఉన్నటువంటి సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని, పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని, రంగనాయకుల స్వామి ఆలయాన్ని సందర్శించి హిందూ బంధువులు అందరితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ"ఈ భూమిలో అనేక ఆలయాలకు సంబంధించిన భూములు ఉన్నాయని నియోజకవర్గ హక్కులకు సంబంధం లేని, హైదరాబాద్ జిల్లాకు చెందిన మైనారిటీ స్కూల్‌ను ఇక్కడ ఎందుకు నిర్మించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వానికి చాలానే ఖాళీ స్థలాలు ఉన్నాయని అవన్నీ వదిలి మహేశ్వరంకి వచ్చి ఇక్కడ నిర్మించడం వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో దేవాలయ భూములను ఇండస్ట్రీలకు నిర్బంధంగా ఇచ్చేశారుబీ కానీ వాటికి ప్రత్యామ్నాయంగా ఒక్క గజం భూమి కూడా ఇవ్వలేదు అని గుర్తు చేశారు. సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయానికి ఇంతవరకు సరైన రోడ్డు సౌకర్యం లేదు, హిందువుల ఆస్తులకు రక్షణ లేకుండా పోయే పరిస్థితిని సబితా ఇంద్రారెడ్డి తెచ్చారన్నారు. "హిందూ దేవాలయ భూములను పట్టించుకోని ప్రభుత్వం, హామీ చేసిన అభివృద్ధి పనులన్నీ మధ్యలో ఆపేసి, కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల కోసం అవసరం లేని పనులు మాత్రమే చేస్తోంది. ఇది మహేశ్వరం ప్రజలపై అన్యాయం. ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణాన్ని అనుమతించము. ప్రభుత్వం వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో సమావేశమై వారి అభ్యంతరాలను విన్నారు."ఇది నియోజకవర్గం గౌరవానికి, ప్రజల హక్కులకు జరిగిన దాడి. మహేశ్వరంలో హిందువుల, దేవాలయాల భూములను రక్షించడం మా బాధ్యత. ఈ విషయంపై పోరాటానికి వెనక్కి తగ్గే ప్రశ్నే లేదు" అని స్పష్టం స్పష్టం చేసి స్థానికులకు మనోధైర్యాన్ని అందించారు.



# మహేశ్వరం ఆర్టీసీ బస్సులో కిచ్చన్న

ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలతో ముచ్చటరోజూ 36వేల మంది ఆడపడుచుల ప్రయాణం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రతీ బీద కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నెలకు దాదాపు రూ.3000 నుంచి రూ.4వేలు ఆదా అవుతుందని కిచ్చెన్న చెప్పారు. మహేశ్వరం పట్టణంలో ఆర్టీసీ బస్సు ఎక్కి పలువురు మహిళా ప్రయాణికులతో లక్ష్మారెడ్డి ముచ్చటించారు. మహేశ్వరం డిపో ద్వారా ఉచితంగా 36 వేల మంది మహిళా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నట్లు కె ఎల్ ఆర్ స్పష్టం చేశారు.రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి త్వరలోనే మహేశ్వరం, కందుకూరు మండలాలకు ప్రతీ ఊరికి బస్సు సౌకర్యం కల్పిస్తామని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి సహా మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీలు, గ్రామ, బూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం ...




ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం శుక్రవారం స్థానిక అన్నారుగూడెం శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, దొడ్డ నరేష్ గురు స్వామి,లింగం స్టాలిన్ స్వామి,మారెళ్ళ వెంకటేశ్వర్లు స్వామి, రాయల నరసింహారావు స్వామి,చీకటి నాగేశ్వరరావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ప్రయాణికుల భద్రత కోసం అభయ యాప్




ప్రజాగొంతుక / మహబూబాబాద్/ నవంబర్/ 21మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో ఆటో ప్రయాణికుల భద్రతను బలపరిచే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 1281 ఆటో వాహనాలకు "మై టాక్సీ సేఫ్ " అనే అభయ యాప్‌కు సంబంధించిన క్యూ ఆర్ కోడ్ అమర్చడం పూర్తయింది అలాగే ఆటో నడిపే వ్యక్తులను ఒక సంస్థతో అనుసంధానం చేసి, ప్రతి సంవత్సరం 350 రూపాయల ప్రీమియంతో ప్రమాదంలో మరణానికి ఒక లక్ష రూపాయల భీమా అందే విధంగా ఏర్పాటు చేశారు. ఈ భీమా పత్రాలు డ్రైవర్లకు అందజేశారు. ప్రయాణికులకు తక్షణ భద్రతా సమాచారం ఆటోలో అసురక్షిత పరిస్థితి ఎదురైనప్పుడు, ప్రయాణికులు ఆటోపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే%-%డ్రైవర్ ఫోటో,వ్యక్తిగత వివరాలు,వాహన సమాచారముతక్షణమే మొబైల్‌లో కనిపిస్తాయి.ఫోన్ నంబర్‌ని యాప్‌లో నమోదు చేసి "ప్రదేశాన్ని తెలుసుకోండి" అనే ఎంపికను ఎంచుకుంటే,అత్యవసర కాల్,అత్యవసర ఫిర్యాదు అనే రెండు ఎంపికలు కనిపిస్తాయి.లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికి ప్రయాణికుడు అత్యవసర కాల్ లేదా ఫిర్యాదు పంపిన వెంటనే, వారి లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికి చేరుతుంది. ఆటోలో ఎక్కిన క్షణం నుండి దిగే వరకు కమాండ్ కేంద్రం ద్వారా గమనిక కొనసాగుతుంది. సమీపంలోని పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు తీసుకుంటారు అభయ యాప్ ముఖ్య ప్రయోజనాలు మహిళా ప్రయాణికులు ఆటో ఎక్కే ముందు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి డైరెక్టర్ వివరాలు చూసుకోవచ్చు.ప్రయాణ సమయంలో ఏదైనా వస్తువులు మరిచిపోయినా, యాప్ ద్వారా ఆటోను గుర్తించి తిరిగి పొందవచ్చు.ఆ ఆటో డ్రైవర్ గతంలో ఏదైనా నేరంలో పాలుపంచుకున్నట్లైతే, స్కాన్ చేసిన వెంటనే "ఈ ఆటో సురక్షితం కాదు" అనే ఎరుపు సూచన కనిపిస్తుంది.అసభ్య ప్రవర్తన, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి నడపడం, ఢీకొట్టి పారిపోవడం వంటి ఘటనలను కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు ప్రయాణం పూర్తయ్యాక డ్రైవర్‌కు రేటింగ్ ఇవ్వడానికి కూడా అవకాశం ఉంది.పోలీసులు ఆటో నడిపే వ్యక్తులు నియమాలు పాటిస్తూ, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, పట్టణ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, బయ్యారం సీఐ రవి కుమార్,, డోర్నకల్ సీఐ చంద్రమౌళి,ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్,ట్రాఫిక్ సిబ్బంది, అభయ యాప్ రూపకర్త అభిచరన్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

# మహేశ్వరం గడ్డ బిఆర్ఎస్ అడ్డ మంచే పాండుయాదవ్




ఆధర్మంపై ధర్మం గెలుపు స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు చూపిస్తాం పాండు యాదవ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా మహేశ్వరం మరియు కందుకూరు మండలాలలో సొసైటీ చైర్మన్ లను తొలగించడం పట్ల పార్టీ వైఖరి అడ్డదారి దొంగ జీవోలతో బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ లను తొలగించి కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని నియమించడంతో కోర్టుకు వెళ్లడం జరిగింది హైకోర్టు తక్షణమే తొలగించిన పాత చైర్మన్ లను మహేశ్వరం పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ ని యదావిధిగా విధులు నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేయడం జరిగింది తిరిగి యధావిధిగా మహేశ్వరం పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తో పాటు వైస్ చైర్మన్ వెంకటరెడ్డి మరియు డైరెక్టర్లను నియమించడం జరిగింది మాజీ మంత్రి సబితఇంద్రరెడ్డికి పిఎసిఎస్ చైర్మన్ ల పట్ల ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు మహేశ్వరం ప్రజానీకం తెలియజేయడం జరిగింది

# కందుకూరులో తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల కవిత



మహేశ్వరం అంటేనే లక్ష్మీ అనే పేరు ఉంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలో.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ జనం బాటలో భాగంగా రెండు రోజులు రంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తూ మహేశ్వరంలో ప్రజలకు ఉన్న అనేక సమస్యలు వాటిని ఎలా పరిష్కరించాలన్న దానిపై స్థానికులను మేధావులతో చర్చించడం జరిగింది మహేశ్వరంలో జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో.. జాగృతి ఆఫీస్ ఏర్పాటు చేశారు నియోజకవర్గం స్థాయిలో గతంలో ఉన్న ఆఫీసులు కాకుండా ఇది తొలి అడుగు జాగృతి కార్యాలయం ప్రజలకు మంచి జరగాలని మహేశ్వరం అంటేనే లక్ష్మీ అనే పేరు ఉంది జాగృతికి కూడా శుభం జరగాలి మహేశ్వరంలో గతంలో ఉద్యమంలో పనిచేసిన జాగృతి కార్యకర్తలు మళ్లీ సొంతగూటికి చేరుకుంటున్నారు పెద్ద ఎత్తున చేరుతూ జాగృతిని మరింత బలోపేతం చేయాలని కల్వకుంట్ల కవిత తెలియజేశారు



# నర్సాయపల్లిలో దొంగల హల్ చల్ ..ఇంట్లోకి చొరబడి వృద్ధురాలి ఒంటి పై ఆభరణాలు ఇంట్లో నగదు చోరీ.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్21::మద్దూరు(దూల్మిట్ట):: మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఉన్న ఒక ఇంట్లో ఇంటి యజమాని మద్యం విక్రయిస్తున్న క్రమాన గురువారం రాత్రి దొంగతనం ఘటన కలకలం రేపింది. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన యెల్ల వెంకటేశం తన నివాసంలో మద్యం విక్రయిస్తుండగా, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వారి ఇంటికి రాత్రి సమయాన వచ్చి రెండు మద్యం సీసాలు తీసుకుని ఆరు బయట మద్యం సేవించి అక్కడి నుండి వెళ్లిపోయారని, మళ్ళీ తిరిగి వచ్చి తలుపు తియ్యండి అంటూ బలవంతంగా తలుపు తెరిపించి ఇంట్లోకి ప్రవేశించారు. ఆ నివాసంలో వెంకటేష్ తో పాటు తన భార్య కవిత ఉండగా దంపతులను బెదిరించి, కవిత మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడు మరియు రెండు తులాల నల్లపూసల దండ మరియు సుమారు 53 వేల రూపాయల నగదును బలవంతంగా లాక్కున్నారని, ఈ సంఘటన అనంతరం దంపతులు గట్టిగా అరవడంతో ఇద్దరు దొంగలు అక్కడినుండి పారిపోయారని, తదుపరి వారు మద్దూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా, ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎస్సై తెలియజేశారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు



అక్రమ కేసులో భాగంగా నల్గొండ జైలులో రిమాండ్ లో ఉన్న గిర్కటి నిరంజన్ గౌడ్ ని కలిసి ధైర్యం చెప్పి భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్:( ప్రజా గొంతుక న్యూస్ ) చౌటుప్పల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ని కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగంగా మానసికంగా వేధించాలనే ఒక దుర్బుద్ధితో అక్రమ కేసులను బనాయించి అధికార పార్టీ నాయకులు అ ప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రోజు నల్గొండ జిల్లాలో ఉన్న జైలులో నిరంజన్ గౌడ్ ని ములాకత్ ద్వారా కలిసి ఆయనతో మాట్లాడి అన్ని రకాల విషయాలు ఆయనతో చర్చించి ధైర్యంగా ఉండాలని సూచించడం జరిగిందని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.పార్టీ పక్షాన,స్వతహాగా అన్ని రకాలుగా అండగా ఉంటామని అక్రమ కేసులకు భయపడొద్దని ప్రజాస్వామ్యంలో అంతిమంగా ధర్మమే గెలుస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఇలాంటి చర్యలు నిరంజన్ గౌడ్ మానసిక స్థైర్యాన్ని ఏమాత్రం దెబ్బ తీయలేవు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మరియు మండలాలకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన ఏసీపి సతీష్ బాబు





ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (నవంబర్ 21) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని వార్షిక తనిఖీల్లో భాగంగా పరకాల ఏసీపీ సతీష్ బాబు శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయిన కేసులు, పోలీస్ స్టేషన్ రికార్డులు పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని,ఎస్ఐ కి సూచించారు ఈ సందర్భంగా ఏసీపీ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయో ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బంది సూచిస్తూ ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ బాధ్యతయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని,పోలీస్ కి మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట సిఐ రంజిత్ రావు ఎస్సై పరమేశ్వర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆరోపణలు అసత్య ప్రచారం - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /హైదరాబాద్ బ్యూరో :- పారిశ్రామిక భూముల కన్వర్షన్‌పై ఇంపాక్ట్ ఫీజు వసూలు నిర్ణయాన్ని కుంభకోణంగా అభివర్ణిస్తూ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవానికి దూరమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కేటీఆర్ చేసిన ఆరోపణలను పాయింట్ టూ పాయింట్‌గా ఖండిస్తూ పలు ఆధారాలు సమర్పించారు. మంత్రి వివరించిన ప్రకారం, కేటీఆర్ పేర్కొన్న 9,292 ఎకరాల్లో పరిశ్రమలకు కేటాయించిన భూమి కేవలం 4,740 ఎకరాలు మిగిలిన భూభాగాన్ని రోడ్లు, డ్రెయినేజీలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించారని చెప్పారు. పరిశ్రమలకు భూముల కేటాయింపులు ఒక్కరోజులో జరిగేదిలేదని, దశాబ్దాలుగా కొనసాగుతున్న విధానంలో భాగంగా ఈ కేటాయింపులు జరిగాయని తెలిపారు.ఆజమాబాద్, కూకట్‌పల్లి, హఫీజ్‌పేట పరిశ్రమల ప్రాంతాలకు ఫ్రీహోల్డ్ హక్కులు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు జిఓ ఎంఎస్ 19, 20, 21లను 2023 ఆగస్టు 29న జారీ చేసిన విషయం కేటీఆర్ ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతున్నారని విమర్శించారు.ఇటీవల కేబినెట్ ఆమోదించిన భూ వినియోగ మార్పిడి (కన్వర్షన్) ఇంపాక్ట్ ఫీజులపై స్పష్టతనిచ్చిన మంత్రి, 30 శాతం మరియు 50శాతం స్లాబుల ప్రకారం ఫీజులు నిర్ణయించామని తెలిపారు. ఎన్నికలకు నాలుగు నెలల ముందు ఫ్రీహోల్డ్ హక్కులు ఇచ్చినప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత మొత్తాన్ని వసూలు చేసుకుందో స్పష్టత ఇవ్వాల్సి ఉందని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల నెపంతో కేటీఆర్ అసత్య ప్రచారం చేస్తోన్నారని ఆరోపించిన మంత్రి శ్రీధర్ బాబు, "వారి మీడియా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసిందని, ఇప్పుడు అదే మీడియా వాస్తవాలను బయటపెడుతుండడంతో ప్రజలు నమ్మడం లేదని" అన్నారు. అసలు కుంభకోణం జరిగి ఉంటే అది బీఆర్ఎస్ పాలనలోనే జరిగేదని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పరిశ్రమలకు యాజమాన్య హక్కులు ఇచ్చేందుకు రిజిస్ట్రేషన్ విలువపై 100శాతం, భూమి చేతులు మారితే 200 శాతం ఫీజు విధించిన జిఓలు బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిందని గుర్తుచేశారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సర్కారు చేపడుతున్న చర్యలపై అబద్ధ ప్రచారం చేస్తుండడం దురదృష్టకరమన్నారు. కన్వర్షన్ ఇంపాక్ట్ ఫీజుల ద్వారా రాష్ట్రానికి రూ.4,000 నుంచి రూ.5,000 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, అబద్ధాలతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగించవద్దని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు.

# లక్షలాది మందితో వంద సంవత్సరాలు సభ విజయవంతం చేద్దాం - నెల్లికంటి సత్యం



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల సభను నడిబొడ్డున నిర్వహిస్తున్న సందర్భంగా మాస్టర్ వ్యాప్త ప్రచార జాతకం నడిబొడ్డున నిర్వహిస్తామన్నా క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార జాతర నిర్వహించడం జరిగింది ఈ ప్రచార జాతకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అలాగే రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ ఆధ్వర్యంలో ఈరోజు తల్లాడ కేంద్రానికి సాయంత్రం చేరింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నేలికంటి సత్యం పాల్గొని మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ప్రజలకు చెప్పాలని ప్రజల జెండాగా నిలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ ఎంతమంది అమరవీరుల త్యాగాలతో వెలుపెట్టిన ఎర్రజెండా వందేళ్ళ ఉద్యమం, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ వందేళ్ళ ఉత్సవ విజయవంతం కోసం కమ్యూనిస్టు పార్టీ అభిమానులు పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాబోయే రోజుల్లో ఎర్రజెండాని బలోపేతం చేసి సోషలిజ స్థాపనకు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు గారు, బాల నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండు సురేష్ సహకార దర్శి జమ్మల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు, తాటి వెంకటేశ్వర్లు , ఏనుగు గాంధీ, కూచిపూడి రవి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు స్టీల్ గ్లాసులు ప్లేట్లు పంపిణీ



చౌటుప్పల్ '(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో సన్నిధానం అయ్యప్ప స్వాములకు గజం అశ్విన్ కుమార్ -శ్వేత, దంపతులు, వారి కుమారుడు హర్ష ,కూతురు సరయు. స్టీల్ గ్లాసులు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు, ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో,తొర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి,చెవగోని గణేష్ గౌడ్,మార్గం శేఖర్ యాదవ్, బందారపు శివగౌడ్,అందోజు సన్నిధ్ చారి,బొడిగె భాను గౌడ్, చెరుకు చైతన్య,చందు గౌడ్,తొర్పునూరి సాయి, తొర్పునూరి సాయిలుగౌడ్,శివ ప్రసాద్ గౌడ్, కళ్యాణ్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం22నవంబర్2025



## మణుగూరు నుంచి ఏడుల బయ్యారం వరకు రోడ్డు సమస్య, లైటింగ్ సమస్యను పరిష్కరించాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/21 అఖిలపక్ష పార్టీలు, సంఘాల డిమాండ్.మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు సమస్యను, లైటింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్ ఈ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఈ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు యొక్క పరిస్థితిని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, సమస్య తీవ్రతను అర్థం చేసుకొని తక్షణమే మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు మరమత్తులు వెంటనే చేపట్టాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో ఎమ్మెల్యే దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తామని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతామని అన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం , ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తే అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.మధుసూదన్ రెడ్డి, బత్తుల.వెంకటేశ్వర్లు, (సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్), దుగ్యాల. సుధాకర్, జక్కుల. రాజబాబు, తోట. రమేష్, జి.వెంకటేశ్వర్లు (సిపిఐ), వై. పూర్ణచందర్ రావు, యారా?

## ఎస్ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో విస్తృత తనిఖీలు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం.ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంపుల గ్రామంలో శుక్రవారం ఎస్ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా వెహికల్ చెకింగ్ నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన చెకింగ్ పాయింట్ వద్ద ప్రతి వాహనాన్ని ఆపి పత్రాలు పరిశీలిస్తూ పోలీసులు అత్యంత శ్రద్ధగా తనిఖీలు జరిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, మత్తు పదార్థాల అక్రమ రవాణా నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను అరికట్టడం లక్ష్యంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, బీమా, డ్రైవింగ్ లైసెన్స్, ఎమిషన్ టెస్ట్ వివరాలను సమగ్రంగా పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి తగిన సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రత్నాకర్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం చురుకైన చర్యలు చేపడుతున్నారని, ఇటువంటి చెకింగ్‌లు నేరాల నియంత్రణలో కీలకమని చెప్పారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత కాబట్టి వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామకృష్ణ, హరీష్ పాల్గొని వాహనాల బంధ్ర తనిఖీల్లో చురుకుగా పని చేశారు. పోలీసులు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరిస్తే ప్రమాదాలు తగ్గి గ్రామాల్లో శాంతి భద్రతలు మరింత బలపడతాయని తెలిపారు.

## ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం



ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్: మండలంలోని పెద్దపహాడ్ గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా,ఆరోగ్య మరియు నైపుణ్యాల అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలను దత్తత తీసుకోవడంతో పాటు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అప్ గ్రేడ్ పై క్లాస్ రూమ్ సంస్థ సహకారముతో కళ్లజోడులు పంపిణీ మరియు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శిరీష హాజరై మాట్లాడుతూ పాఠశాలల బలోపేతం కొరకు ముందుకు వచ్చి మా గ్రామాన్ని దత్తత తీసుకొని పిల్లలకు అవసరం అయిన విద్య, కళలు మరియు ఆరోగ్యం వంటి అంశాల పైన పని చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.అదే విధముగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యు. శ్రీహరి మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ తమ పాఠశాలను దత్తత తీసుకొని పిల్లలకు అవసరం అయిన కంప్యూటర్,సైన్స్ ల్యాబ్,స్పోకెన్ ఇంగ్లీష్ మరియు మోటివేషన్ లాంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా తమ పిల్లల అభివృద్ధికి ఎంతగానో సహాయ పడుతుంది అని అన్నారు.ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో వున్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆయా రంగాలలో అభివృద్ధి చెందే విధముగా సేవలు కొనసాగించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రాథమిక పాఠశాల హెచ్ ఎమ్ మాట్లాడుతు పిల్లలకు అవసరం అయిన ప్రతి అంశాన్ని తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేయడం చాలా సంతోషం అని ఆనందాన్ని వ్యక్తపర్చడం జరిగింది.ఈ కార్యక్రమములో ఎర్త్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాజు అంజనేయులు,మోటివేషన్ స్పీకర్ నరేష్,తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల,ఫిషరీస్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ సాయి చేతుల మీదుగా జనగామ జిల్లా బెస్ట్ సొసైటీ అవార్డును జనగామ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ నిమ్మల స్వామి ముదిరాజ్ అందుకోవడం జరిగింది.

ప్రజా గొంతుక న్యూస్/జనగామ:

## పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేయండి



కేంద్ర మంత్రి జయంత్ సింగ్ చౌదరి ని కోరిన టీఆర్ఎల్పి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 20 /కొత్తగూడెం :భద్రాద్రి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ అధ్యక్షులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ సింగ్ చౌదరిని ఆ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ కోరారు. తెలంగాణ పర్యటన సందర్భంగా హైదరాబాద్ వచ్చిన రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ అధ్యక్షుడు జయంత్ సింగ్ చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసిన కట్ట సతీష్ జిల్లాలో పార్టీ పటిష్టత కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేవలం సింగరేణి కంపెనీ మీద ఆధారపడి జీవనం కొనసాగించిన నాటి నుండి ఇప్పటి వరకు అనేక మార్పులు జరిగినప్పటికీ జిల్లా కేంద్రం కొత్తగూడెం తో పాటుగా ఇల్లందు ప్రాంతంలో కొత్త పరిశ్రమలు లేక నిరుద్యోగ యువత ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన పరిశ్రమలు నెలకోల్పేందుకు సహకరించాలని కట్ట సతీష్ కోరారు. పరిశ్రమల స్థాపనతో జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేయాలని కోరారు.

### బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ చేతులు మీదగా

## షీల్డ్, ప్రశంస పత్రాలు అందుకున్న టాలెంట్ స్కూల్ విద్యార్థులు:



సత్తుపల్లి నవంబర్ 21, ప్రజా గొంతుక న్యూస్: రాంబాబు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో%ఁ% టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ.జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఈరోజు సత్తుపల్లి మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నారపోగు రామ్ చరణ్, ముప్పాల కావ్య, షేక్ ఆస్సియా లు ద్వితీయ స్థానం సాధించి గంగారం బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ మరియు సత్తుపల్లి విద్యాశాఖ అధికారి చేతులు మీదగా షీల్డ్ మరియు ప్రశంస పత్రాలు అందుకోవడం జరిగింది.. విజేతలను టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు. మరియు ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.



## ప్రథమ స్థానంలోత్రివేణి

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన రిషిత తొమ్మిదవ తరగతికి చెందిన సాయి దీక్షిత్ ఎనిమిదో తరగతికి చెందినవిజయ సహస్ర లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు శాంతి నగర్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో ముందుకుసాగితేవిజయం

### వెంటాడుతుంది:దాసరిమనోహర్ రెడ్డి







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు సాగితే లక్ష్యసాధన స్వయంగా వారిని చేరుకుంటుందని మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఫ్రెషర్స్ డే 'ఆగమనం%–%2కె 25' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు నిరుద్యోగులుగా మిగలకుండా మెగా ఉద్యోగ మేళాలను నిర్వహించి ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా కృషి చేస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో నాక్ అక్రిడేషన్, అటానమస్ గుర్తింపు పొందిన ఏకైక ఇంజనీరింగ్ కళాశాలగా నిలిచిన ట్రినిటీకి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో అటానమస్ కాలేజ్‌గా పూర్తిస్థాయి గుర్తింపు అందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ఫీల్డ్ ట్రిప్స్, ఇండస్ట్రియల్ విజిట్స్ నిర్వహించడంతో వారి ప్రాక్టికల్ జ్ఞానం పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని సూచించారు.అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రభుత్వ ఉద్యోగాలు, పరిశ్రమల్లో బీటెక్ విద్యార్థులకు ఉన్న అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, క్రీడల్లో విజేతలైన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఏఓ సురేష్, డా. నటరాజన్, రాజిరెడ్డి, చొప్పది వంశీ, ఈఈఈ హెచ్ఓడీ వంశీ, ఈసీఈ హెచ్ఓడీ ప్రభాకర్, సి ఎస్ ఈ హెచ్ఓడీ స్వాతి, %ఎంబా% హెచ్ఓడీ పద్మిని, ఎంబీఏ హెచ్ఓడీ డాక్టర్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన, డాక్టర్ :మట్టా దయానంద్ :

సత్తుపల్లి నవంబర్ 21 ప్రజా గొంతుకు న్యూస్ :రాంబాబు సత్తుపల్లి మండలం.నారాయణపురం గ్రామానికి చెందిన శీలపురెడ్డి వెంకటరెడ్డి. మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో

### నెలకొన్న సమస్యలు,అభివృద్ధి పనులపై..

కమిషనర్ తో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శుక్రవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ, జీహెచ్ఎంసీ కమిషనర్ %=.ఎ%. కర్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిషనర్‌తో విస్తృతంగా చర్చించారు. శేరిలింగంపల్లి పరిధిలో జరుగుతున్న హెచ్-సిటీ ప్రాజెక్టులు, ఎస్ఎన్‌డీపీ నాలాల విస్తరణ పనులు వేగవంతం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయడంలో ఎక్కడా రాజీ పడబోమని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి అధిక మొత్తంలో నిధులు ఆమోదం పొందేలా కృషి చేస్తానని గాంధీ తెలిపారు. అదేవిధంగా రోడ్ల పునరుద్ధరణకు నిధులు వెంటనే విడుదల చేయాలని, మట్టి రోడ్లు ఉన్న ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి చేయాలని,కాలనీల్లో స్ట్రీట్ లైట్లు (విధి దీపాలు) లోపాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున వెంటనే మరమ్మతులు, నూతన దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, కమిషనర్ ఆర్ వి. కర్ణన్ ను కోరారు. ఈ విషయాలపై మిషనర్ %=.ఎ%. కర్ణన్ సానుకూలంగా స్పందించారు. మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, రోడ్ల నిర్మాణం సహా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలి...




శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 21 (ప్రజాగొంతుక) : గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా నడుస్తూ, ఎప్పుడూ పూర్తవుతాయో తెలియక ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జితేందర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా నడుస్తూనే ఉన్నాయని, జిహెచ్ఎంసి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వలన రోడ్డుపనలో జాప్యం జరిగి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు విస్తరణ చేయడానికి నిధులు మంజూరైనా రోడ్డు పనులు వేగంగా ఎందుకు జరుగుతున్నాయో అధికారులు తెలియపరచాలని డిమాండ్ చేశారు, గతంలో కూడా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనుల విస్తరణ కోసం మేము పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి చందానగర్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం అందించామనీ, అయినా కూడా అభివృద్ధి పనులలో కమిషనర్, సంబంధిత అధికారులు అలసత్వం వహించడం వలనే పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు, హాఫీజ్ పేట్ డివిజన్ సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. కోట్ల రూపాయల వ్యహంతో నిర్మించిన కూరగాయల షెడ్లను లబ్ధిదారులకు కేటాయించకపోగా అక్కడ అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారని గతంలో కుడా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజాధనం అన్న ప్రజా సమస్యలన్న లెక్కలేకుండా పోయిందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యల తీర్చడంలో విఫలమై, పార్టీలు మారడంలో సఫలీకృతుడైతున్నాడని, ప్రజలు మా ఎమ్మెల్యే ఎక్కడా అని ప్రశ్నించే రోజులొచ్చాయని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుకుంటున్నానని, ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను, డ్రైనేజ్, పారిశుధ్యం, అభివృద్ధి మౌలిక వసతులపై దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, సత్యనారాయణ రాజు, కోటేశ్వరరావు, దేవాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, పవన్, రాజు, రంగారెడ్డి, బాబు రెడ్డి, పద్మ, సరోజ, శ్రీనివాస్, రాజు యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు.

# హైడ్రా అరాచకాలను తరిమికొట్టాలి



హిందూ దేవాలయాల జోలికొస్తే సహించేది లేదు..శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాగొంతుక) : గత 20 సంవత్సరాలుగా మాధాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువు వద్ద ఉన్న పురాతన హనుమాన్ దేవాలయాన్ని హైడ్రా అధికారులు తొలిగించాలని చూడగ బీజేపి ఆధ్వర్యంలో వి.హెచ్.పి, భజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకుని అడ్డుకోవడం జరిగింది, ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు తదనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ గారితో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నారు, హైడ్రా అధికారులు తొలిగించాలని చూడటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు, పెద్దలకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయం చేస్తూన్న హైడ్రా అధికారులు తీరు సరైనది కాదని, నిన్న మొన్నటి వరకు సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, ఇప్పుడు హిందూ దేవాలయాల జోలికి వస్తున్నారనీ మండి పడ్డారు. పైన దేవుడు, ఇక్కడి ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని, మిమ్మల్ని మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తొలగించే రోజు దగ్గర లోనే ఉందని హెచ్చరించారు. కొన్ని నెలల క్రితం నానక్ రామ్ గూడ లోని కాళి మాత అమ్మవారి ఆలయాన్ని ఇలాగే తొలగించాలని నోటీసులు ఇస్తే అడ్డుకున్నాం, ఇప్పుడు సున్నం చెరువు హనుమాన్ టెంపుల్ జోలికి వచ్చారని, రోడ్ మధ్యలో ఉన్న దర్గాలు, ముస్లిం స్మశాన వాటికలను, పక్కనే ఉన్న దర్గా జోలికి వెళ్ళే దమ్ము లేని మీకు హిందువులు ఎంతో పవిత్రంగా పూజలు చేసే దేవుళ్ళు అంటే చులకనా అని అన్నారు. హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదనీ ప్రతి దగ్గర అడ్డుకుని తీరుతామని, విగ్రహాలు, దేవాలయాలు తొలగించేందుకు హైడ్రా అధికారులు చూపుతున్న అత్యుత్సాహం, కబ్జాలు, ఆక్రమణల మీద దృష్టి పెడితే అందరూ హర్షిస్తారన్నారు. ఇంకోక్కసారి ఇలా జరిగితే హిందువులందరూ ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మహేందర్ యాదవ్, శివ కుమార్ యాదవ్, లింగస్వామి, నరేష్, రాము యాదవ్, సుమన్, శీను నాయక్, స్రవంతి, బజరంగ్ దల్, విశ్వహిందూ పరిషత్ వారు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ కు కార్పొరేటర్ రాగం శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాగొంతుక) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇటీవలే భారీ మెజారిటితో ఎమ్మెల్యేగా గెలిచిన వి.నవీన్ యాదవ్ ను, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుక్రవారం యూసుఫ్ గూడాలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టిందన్నారు. నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపులో ఎంతో కష్టపడి పని చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సైతం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, మారబోయిన సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రామగుండంలో టీబీ ఛాంపియన్లకు ప్రత్యేక శిక్షణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి రామగుండం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ మేడం, జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి సార్ ఆదేశాల మేరకు శుక్రవారం రామగుండం యూపీఎస్సీలో 15 ఆయం సెంటర్లకు చెందిన 30 మంది టీబీ ఛాంపియన్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ స్టేట్ లీడ్ మిస్టర్ పురుషోత్తం, డిస్టిక్ లీడ్ దేవోజు శ్రీనివాస్, టిబి రిసోర్స్ పర్సన్ దాసరి అంజలి పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాలో క్షయవ్యాధి కేసులు తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వంతో అందిస్తున్న సదుపాయాలు, టీబీ లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు, చికిత్స ప్రాముఖ్యతపై శిక్షణ ఇచ్చారు. గతంలో టీబీ నుంచి కోలుకుని ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యతలు వహిస్తున్నవారే టీబీ ఛాంపియన్లు అని నిర్వాహకులు వివరించారు. అనంతరం తమ తమ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్ల ద్వారా గ్రామసభలు, మహిళా సంఘాల సమావేశాలు, పాఠశాలలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రజలకు టీబీపై అవగాహన పెంపొందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఛాంపియన్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ రాజమౌళి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, మంతిని డిప్యూటీ డిఎంహెచ్ఓ, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# మందపాటి ప్రసాద్ రెడ్డి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర

## కాంగ్రెస్ నాయకులు డాక్టర్ :మట్టా దయానంద్.

సత్తుపల్లి మండలం మెరిశెట్టి వారిపాలెం గ్రామం లో, మందపాటి ప్రసాద్ రెడ్డికి,మరియు పాములపాటి కృష్ణవేణికి, ఇరువురికి ఇటీవల స్టంట్ వెయ్యగా ఇరువురిని ఈరోజు వారి నివాసం లో కలుసుకొని, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించిన,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి, చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, కాంగ్రెస్ నాయకులు తోట రాజేష్, గంగాధర్ రావు, రంగారావు, గురదలా నాగేశ్వరావు,సత్తి రెడ్డి, శ్రీనివాస్ రావు, నారాయణ రావు, ఎర్ర గట్ల శ్రీనివాస్ రావు, నల్ల తిరుపతి,వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, సీతా రెడ్డి, నర్సా రెడ్డి, శ్రీకాంత్, గౌరీ శంకర్, ప్రవీణ్, మహేష్,సత్తుపల్లి మండలం, మెరిశెట్టి వారి పాలెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సత్తుపల్లి పట్టణం, మండలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



# మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 21 నవంబర్ 2025.మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ గారి తండ్రి జక్క కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి చిత్రపటానికి బిఆర్ఎస్ మండల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ జెడ్పిటిసి బానోతు పత్తి నాయక్, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య, మండల నాయకులు బోడ బద్దు నాయక్, మండల ఎన్నికల కమిటీ సభ్యులు జునూతల మహేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ రఫీ, మండల ఉపాధ్యక్షులు బానోతు గణేష్, కుసుమ నరేందర్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ కుమార్, మాజీ సర్పంచ్లు కుండె మల్లయ్య, బాదావత్ వీరన్న, హంస విజయరామరాజు, అంద్ర బాలజోజి, మాజీ ఎంపిటిసి పరకాల రాజన్న, మండల నాయకులు కడారి సాయిలు, ములుక సాంబయ్య కవి, ఎదురబోయిన సాంబయ్య, భూక్య కిషన్, మూడు రమేష్, బానోత్ హరి కిషన్ నాయక్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, గుర్రం రవి, ఎదురబోయిన నరసింహస్వామి, బషీర్ భాషబోయిన రామలింగం, దేవా, రవి, సంపత్, యాకు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు. గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గంకార్యవర్గం.

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ నవంబర్:21 తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం-నల్లగొండ %డ% సూర్యాపేట జిల్లాల నూతన కార్యవర్గం 5%+%ఎన్నిక గురించి జరిగిన ఎన్నికలలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి స్థానాలకు పోటీలో ఎవరూ లేకపోవటంతో సభ్యులందరి ఆమోదముతో ఏకగ్రీవంగా అధ్యక్షులు గా నల్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గా యేశాల విశ్వ కుమార్ ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి గంజి వెంకట శ్రీనివాస్ ప్రకటించారు. ఎన్నికైన నూతన కార్యవర్గం మూడు సంవత్సరాలు పనిచేస్తుందని తెలిపినారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు :అధ్యక్షులు నల్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి యేశాల విశ్వ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ చిలుకూరి వెంకటేశం, కోశాధికారి పున్న వేణుగోపాల్, ఉపాధ్యక్షులు మిర్యాల వేంకటపతి, రాపోలు రవి, ఆనందపు సత్యనారాయణ, బీమనపల్లి దుర్గయ్య, పొట్టబత్తుల జ్యోతి, మిర్యాల సుధాకర్. సహాయక కార్యదర్శి వేషాల శ్రీదేవి, గంజి నారాయణ, యేశాల శివ, గంజి వెంకన్న, గోషిక శివ కుమార్, గంజి ధనుంజయ, చేరిపల్లి శ్రీనివాస్. ప్రచార కార్యదర్శి గంజి నవీన్ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ తిరందాసు సంతోష్ కుమార్ , దొంత దామోదర్, గంజి ఉపేందర్, పగిడిమర్రి శివ కుమార్, దునుక జగదీశ్వర్, జెల్ల ఉమ. లికార్యవర్గ సభ్యులు జల్ద శ్రీనివాస్, కొంగరి పాండు, ఏలే శ్రీనివాస్, సామల సురేంద్ర బాబు, కోడి నరసింహ స్వామి, గుర్రం శ్రీనివాస్ , ముగ్గు రవి కిరణ్, దేవులపల్లి రవి. మ్యారేజ్ బ్యూరో కన్వీనర్ పెండెం వెంకటేశ్వర్లు, మ్యారేజ్ బ్యూరో కో కన్వీనర్లిచిలుకూరి గోవర్ధన్.నూతన కార్యవర్గ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు యాదగిరి ,రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి తిరందాసు యాదగిరేందర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గంజి వెంకట శ్రీనివాస్ , పొట్టబత్తుల శ్రీనివాస్ మరియు పద్మశాలి ఉద్యోగులు తదితరులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఆ మార్కండేయ స్వామి వారి ఆశీస్సులతో ఈ సంఘ అభివృద్ధి కి మరియు పద్మశాలీల అభివృద్ధికి మనవంతు సహాయ సహకారాలు అందించాలి అని, మనము పూర్వము నిర్వహించినట్లే సేవా కార్యక్రమాలు ఇంకా విస్తృతముగా చెయ్యాలి అని, అన్ని శాఖలలో విధులు నిర్వహించే మన పద్మశాలీ ఉద్యోగులు అందరూ కూడా ఇలాంటి కార్యక్రమాలకు చేయూత అందించాలి అని, మన సంఘము ద్వారా నిర్వహించే వివాహ పరిచయ వేదికను అందరూ వినియోగించుకోవాలి అని ఈ సందర్భముగా తెలియచేశారు.

# నరసాపురంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



వలిగొండ నవంబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య వాటర్ ప్లాంట్ ను అలాగే ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ ఒక్క పేదవారికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందన్నారు ప్రజా ప్రభుత్వం పేదవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు ఇందిరమ్మ ఇండ్లతో సహా ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రయాణికులకు అంతరాయం కలగకుండా గుంతలకుమట్టి వేస్తున్న

– రోడ్డు భవనాల శాఖ గ్యాంగ్ మ్యాన్ పెద్ద తిమ్మప్ప జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల్ కుర్వపల్లి గ్రామ స్టేజి నుండి బింగుదొడ్డి స్టేజి వరకు ఇయన చెట్ల పని చేస్తూ అలాగే రోడ్డు గుంతల మయాన్ని మట్టి వేసి పుంచుతూ మంచిగా పని చేస్తు న్నారు. అలాగే ప్రతినిత్యం తిరిగే వాహనాలకు ప్రయాణానికి ఎటువంటి అటంకం కలగకుండా గుంతలకు మట్టి వేస్తున్నారు. మరియు ఇయనకు ప్రయాణి కులతో అభినందనలు మన్నానాలు పొం దుతూ..నేడు సద్దలోనిపల్లి అమరవాయిల దగ్గర గుంతలకు మట్టి వేస్తున్న గ్యాంగ్ మ్యాన్ పెద్ద తిమ్మప్ప ను వాహనదారులు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు.

RNI:TGTEL/25/A1032

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం22నవంబర్2025

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం : అవగాహనతోనే నిర్మూలన



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి బందారికుంట అంగన్వాడీ కేంద్రంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ,, బాల్య వివాహాలు చేయడం లేదా ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాల నిషేధ చట్టం%–%2006లోని ముఖ్యాంశాలను మహిళలకు వివరించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండక ముందే ఆడపిల్లకు పెళ్లి చేస్తే ఆమె ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో ఉదాహరణలతో వివరించారు. బాల్యవివాహాల వల్ల జరిగే సామాజిక, ఆరోగ్య సమస్యలపై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరి చేత బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతిజ్ఞ చేయించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన మహిళా సహాయ హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 1091లను వివరించి, సమాజంలో ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, రేఖ, శైలజ పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారులు ఏకం కండి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 21 నవంబర్ 2025.చెన్నారావుపేటలో ఘనంగా జాతీయ మత్స్యశాఖ దినోత్సవం. ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన ముదిరాజ్ మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు.జాతీయ మత్స్యశాఖ దినోత్సవం పురస్కరించుకొని చెన్నారావుపేట మండలంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు హంస విజయరామరాజు ఆధ్వర్యంలో సంఘం నాయకులు శుక్రవారం ఉదయం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ముదిరాజ్ సంఘ నాయకులు సమావేశం కాగా సంఘం అధ్యక్షులు హంస విజయరామరాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం విజయరామరాజు మాట్లాడుతూ... మత్స్యకారులు ముదిరాజులు ఐక్యమత్యంతో ఉండి హక్కుల సాధనకై పోరాడాలి మత్స్యకారుల సంక్షేమ మత్స్య పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నుండి వచ్చే రాయితిలు, రిజర్వేషన్లు అమలు అయ్యేలా పోరాడాలని మత్స్యకారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి.

కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కు టిడబ్ల్యూజెఎఫ్ వినతినల్లగొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: 21 :నవంబర్జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యాలయంలోని పరిపాలన అధికారి మోతిలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి అయూబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాలుగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోగా దానిని రెన్యువల్ చేసుకుంటూ పోతున్నారని చెప్పారు. ఈ మూడేళ్ల కాలంలో అనేక మంది జర్నలిస్టులు చేర్పులు మార్పులు జరిగాయని దాని వలన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ రాక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే కొత్త అక్రిడేషన్ కార్డు జారీ చేసే విధంగా విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాల వారీగా అక్రిడేషన్ కమిటీలను నియమించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మండలాల వారిగా పని చేసే జర్నలిస్టులకు మండల కేంద్రాలలో ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు ప్రైవేట్, కార్పొరేటర్ ఆసుపత్రిలో చెల్లుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఆ కార్డుల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని జర్నలిస్టు లకు హెల్త్ కార్డులు అన్ని ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రులలో చెలుబాట అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% ఫీజు రైతు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా జర్నలిస్టులకు విధులు ముగించుకుని రాత్రి వేళలో ఇంటికి వెళ్లే సమయంలో రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి సమస్యలు త్వరత గతంగా పూర్తి అయ్యేలా చూడాలని కోరగా ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపిస్తానని ఏవో మోతిలాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు సాదత్ అలీ, వరుణ, జిల్లా నాయకులు పుష్ప లత, ఖాజా నాజీముద్దీన్, నరేందర్ రెడ్డి, నాగయ్య, రామకృష్ణ, బాలరాజు, సైదులు, హరికృష్ణ, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డుని నలబై వేల రూపాయలతో మరమ్మతులు చేయించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:21 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం.కామారెడ్డి గూడెం నుంచి కంపాలపల్లి వరకు వున్న రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డుని మరమ్మతులు చేయించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నకామారెడ్డి గూడెం మరియు కంపాలపల్లి గ్రామస్తుల కోరిక మేరకు అడగ్గానే మహంకాలమ్మ కుంట అలుగు నీరు పోయే దగ్గర గుంతల్లో మట్టి పోయించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నగ్రామస్తులు మాట్లాడుతూ పాలకులు చేయలేని పని బుసిరెడ్డి పాండురంగారెడ్డిని అడగ్గానే చేయడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. గ్రామ సమస్యలను పాండన్న దృష్టికి తీసుకువెళ్ళాము.పాండురంగారెడ్డి కి మా ధన్యవాదాలు అని ఆ గ్రామాల్లోని ప్రజలు తెలిపారు.

## కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో





డాన్ బోస్కో సంస్థ గిరిజన ప్రాంతంలో పేద ప్రజలకు నిత్యవస సరుకులు పంపిణీ వెంకటాపురం నవంబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, బోధపురం గ్రామపంచాయతీ, లో సీతారామపురం గ్రామంలో నిత్యవస సరుకులు పంపిణీ చేసిన కాఫేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామ ప్రాంతంలో వరద బాధితులకు మరియు నిరుపేద గిరిజన కుటుంబాలకు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ నిత్యవసర సరుకులు పంపిణీ 60 కుటుంబాలకు 10కేజీ బియ్యం.కేజీ పంచాదార నూనె పేకెట్, దుప్పట్లు, పప్పు,చింతపండు,మసాలా,పసుపు, శనగలు,కారం,సబ్బులు, ? గోధుమపిండి, బరకం 3000 రూపాయల విలువ చేసే సామాగ్రిలు కుటుంబాలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాన్ బోస్కో రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్ హాజరైనారు. కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ చేసే సేవలను పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థను ఇక ఎన్నో సేవలు అందించాలని కోరడం జరిగింది. ఈ సమావేశాన్ని మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో ప్రజలు వరద సమయం లోఅనేక ఇబ్బందులు పడుతున్నారు. కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అని గ్రామం లోనీ ఆచారం సాంప్రదాయం మరిచి పోతున్నారు. మన ఆచారాలను కాపాడుకోవాలని తెలియజేసినారు. ప్రారంభించినారు ఏజెన్సీ ఏరియాలో ప్రాంతంలోఉపయోగపడే వివిధ పథకాలు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుంది. అని కొనియాడినారు అలాగే బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా చెయ్యాలని గ్రామస్తులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ గొంది హనుమంత్. వెంకటాపురం యానిమేటర్స్ ప్రశాంత్, నరేష్, ఇందిరా, సుజల,పద్మ, ప్రజలు సీతారాంపురం గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.



## అండర్17రాష్ట్రస్థాయి బాస్కెట్, బాల్ ,క్రీడకుఎర్రవల్లివిద్యార్థిశివఎంపిక

అభినందించినపాఠశాల డైరెక్టర్ వీర శ్రీనివాసరెడ్డిప్రజాగొంతుకజిల్లాప్రతినిధిఎద్దులదేవేందర్ రెడ్డి గద్వాల జిల్లా.జోగులాంబగద్వాలజిల్లాఎర్రవల్లి మండలం ఎర్రవల్లిశ్రీసరస్వతిఇంటర్నేషనల్, సీబీఎస్ఈ పాఠశాలలోపదవతరగతి చదువుతున్న శివ ఉమ్మడిమహబూబ్నగర్ జిల్లాతరఫున,రాష్ట్రస్థాయిబాస్కెట్,బాల్,క్రీడకు ఎంపికకావడంపట్లపాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినిశివనుఘనంగాఅభినందించారు.జోగులాంబగద్వాలజిల్లా పరిధిలోని ఎస్ జి ఎఫ్–69ఎస్.ఆర్.విద్యానికేతన్ పాఠశాలనందు ఉమ్మడిమహబూబ్నగర్ జిల్లాబాస్కెట్,బాల్,క్రీడాఎంపికలోభాగంగాఉత్తమ క్రీడాను కనపరిచిన క్రీడాకారులనుజిల్లాతరఫునఎంపిక చేయడం జరిగినది.అందులోభాగంగాఎర్రవల్లిశ్రీసరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల కు చెందిన విద్యార్థి పి శివను ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి ఎంపిక పట్లఆనందంవ్యక్తంచేసినపాఠశాలడైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి.సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిమీడియాతోమాట్లాడుతూపాఠశాలస్థాయిలోనేవిద్యార్థులకువేటిపై మక్కువ ఉందో వాటిని మనం అందించడంలో ముందుఉంటేవిద్యార్థులు ఎంత కష్టమైనా సరే గెలవాలని కసి పట్టుదల వారిని ఇంకో స్థాయిలో నిలబెడుతుందనిపాఠశాలడైరెక్టర్,వీరశ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈకార్యక్రమంలోపాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి,కరస్పాండెంట్,మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్,కుమార్,వ్యాయామఉపాధ్యాయులుకిరణ్,అనిల్,అరుణ్ తదితరులుపాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి అండర్ 17 ఖోఖో పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థి స్పందన.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 21 నవంబర్ 2025. ఉమ్మడి వరంగల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 17 విభాగం ఖోఖో పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి పప్పు స్పందన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైంది. ఈనెల 18వ తేదీన ప్రాక్టీసింగ్ హై స్కూల్ హనుమకొండ నందు సెలక్షన్స్ జరిగాయి. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు యాదాద్రి జిల్లా జడ్పిహెచ్ఎస్ పంతంగి నందు 23 నుంచి 26 వరకు జరుగుతాయని వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన పప్పు స్పందన మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, ఉపాధ్యాయులు సునీత, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ ఉదయ్ కుమార్, ఎల్ మొగిలి, హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.




## కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా సమన్వయ అధికారికి శుభాకాంక్షలు

ఎర్రవల్లి మండలం కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల/కళాశాల, ఐజ యందు ఆరు స్కూళ్ల ప్రిన్సిపాల్స్ మరియు సోషల్ మీడియా ఇంచార్జెస్ లు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా సమన్వయధికారి మరియు సోషల్ వెల్ఫేర్ స్కూల్, గట్టు ప్రిన్సిపాల్ శ్రీమతి శోభారాణి మేడం గారిని మర్యాదపురంకగా కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాళ్లకు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ఫలితాలను జిల్లాలో మొదటి స్థానం లో నిలబెట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్స్ కల్పన, జాన్సీ, రామాంజనేయుడు, సురేష్, రాజు సోషల్ మీడియా కోర్డినేటర్ లు ప్రకాష్ మరియు ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు.

## కరాటే టోర్నమెంట్ లో విజయ బేరి మోగించిన..లక్ష్య స్కూల్ విద్యార్థిని



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా: నవంబర్:21 16-11-2025.ఆదివారం నకిరేకల్ లో జరిగిన ఇంటర్ స్టేట్ షోటో ఖాన్ కరాటే టోర్నమెంట్ లో విజయ బేరి మోగించిన లక్ష్య స్కూల్ విద్యార్థి. కరాటే ఛాంపియన్ షిప్ 2025.లో జరిగిన కరాటే టోర్నమెంట్ లో విజయ బేరి మోగించిన లక్ష్య స్కూల్ విద్యార్థి. గోరటి దీపిక. కమస్య పథకం గెలుపొంథా రు.వీరిని లక్ష్య స్కూల్. డైరెక్టర్.ఎన్ సతీష్ ,ఎన్. విజయ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ , ప్రిన్సిపాల్,ఏ శ్రీనివాస్ అభినందనలు తెపలిపారు.ఈ టోర్నమేంటోలో. తెలంగాణ %ఉ%ఆంధ్రప్రదేశ్. జే కే ఏ కరాటే అసోసియేషన్ చీఫ్. రాపోలు సుదర్శన్ మాస్టర్ టోర్నమెంట్ అరగనైజర్ అంతటి సోములు . స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్. వీరికి శిక్షణ ఇచ్చింది. మాస్టర్.కే సైదులు.బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ హాలియా. స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్. జాయింట్ సెక్రెటరీ.కరాటే అనేది నేటి సమాజం లో అమ్మాయిలకు ఎంతో అవసరం ఎదుటివారి మీద ఆధార పడకుండా తమని తాము రక్షించుకునే రక్షణ కవచం లాగా ఉపయోగ పడుతుంది అని అయన తెలిపారు. ప్రతి తల్లి తండ్రులు. అమ్మాయిలకు కరాటే లాంటి ఆత్మ రక్షణ విద్యను నేర్పించాలి అని. వారు చెప్పారు

RNI:TGTEL/25/A1032 ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఆసుపత్రులు జాగ్రత్త: బయో వేస్ట్ ఉల్లంఘనలకు కఠిన చర్యలు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం మున్సిపల్ పరిధిలో బయో%-%మెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణపై శుక్రవారం ప్రత్యేక సమావేశం జరిగింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) %ఌ% మున్సిపల్ కమిషనర్ శ్రీమతి జె. అరుణశ్రీ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ%-%ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, డెంటల్ క్లినిక్స్, స్కాన్ సెంటర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ వ్యర్థాలలో బయోమెడికల్ వ్యర్థాలు కలపడం తీవ్రమైన నేరమని, మున్సిపల్ కార్మికులకు ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరగడం? కాక పర్యావరణం, ప్రజారోగ్యానికి ముప్పు కలుగుతుందని స్పష్టం చేశారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం%-%2016, మున్సిపల్ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్%-%2010 మేరకు తప్పనిసరిగా చర్యలు, జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. అన్ని ఆసుపత్రులు అధీకృత బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీలతో టై-అప్ చేసుకోవాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి ఎన్ఓసి కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓట్, వార్డ్, లేబర్ రూమ్, ల్యాబ్స్ వంటి సోర్స్‌ల వద్దనే కలర్ కోడ్ బిన్స్‌లో వ్యర్థాలను వేరు చేయాలని సూచించారు. సెగ్రిగేషన్ సరిగా లేకపోతే ఏజెన్సీలు వ్యర్థాలను తీసుకోకపోవడంతో అవి మున్సిపల్ వేస్ట్‌తో కలిసే ప్రమాదం ఉందని, అలాంటి ఆసుపత్రులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఏజెన్సీ వాహనం రాకపోయినా, టై-అప్ రిన్యువల్ లేకపోయినా వెంటనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లేదా ఆరోగ్య శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజా ఆరోగ్య భద్రత కోసం ఆసుపత్రుల యాజమాన్యాలు, డాక్టర్లు, ఐఎంఏ సభ్యులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సీనియర్ అదనపు మరియు డిప్యూటీ కమిషనర్లు, డా. కృపాబాయి, బయోమెడికల్ వేస్ట్ ఏజెన్సీ ప్రతినిధి సతీష్, ఐఎంఏ అధ్యక్షులు క్యాసాని శ్రీనివాస్, డా. లక్ష్మీవేణి, డా. రాపోలు వనజ, డా. దామెర అనీల్‌కుమార్, ప్రైవేట్ ఆసుపత్రుల యజమానులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముట్టడి




నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:21 కలెక్టరేట్ ముందు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముట్టడికార్యక్రమం నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ అన్న పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో కలెక్టరేట్ ముందు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలని చట్టబద్రత కల్పియాలని నినాదంతో ఈరోజు పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టడం జరిగింది బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం గడిచిన 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం ముఖ్యమంత్రి 56 సార్లు ఢిల్లీకి పోయి ఒక్కసారి కూడా ప్రధానితో చర్చించకపోవడం కేంద్రం రాష్ట్రాలకు243%ఙ% 6 ఆర్టికల్ ప్రకారం స్వయప్రత్పతి 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్లు ఇవ్వడానికి పూర్తి అధికారం ఉన్నది. కానీ విద్య.ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లుఇవ్వాలంటే కేంద్రం.పార్లమెంట్లో బిల్లు పెట్టి 9%ష్ట్ర% షెడ్యూల్లో చేరిస్తే తప్ప దానికి చట్టబద్రత రాదు. 3500 కోట్ల రూపాయలు సాకు చూపి అభివృద్ధి కుంటుబోతుందని చెప్పి స్థానిక సంస్థ రిజర్వేషన్ల కోసం తర్వాత జెడ్పిటిసి ఎంపిటిసి లకు ఎన్నికలకు నిర్వహిస్తామని చెప్పడం ఇది చాలా దారుణం ఇప్పటికైనా స్థానిక సంస్థల రిజర్వేషన్లు చట్టబద్రత కల్పించేంతవరకు ఎన్నికలకు పోకూడదని నల్గొండ బీసీ సంక్షేమ సంఘం పక్షాన డిమాండ్ చేస్తా ఉన్న ధర్నా అనంతరం ఏవో కి విన్నతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమం లో జిల్లా జేఏసీ చైర్మన్ నర్సా ప్రసన్న,రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ జిల్లా కోశాధికారి రమేష్ గౌడ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయిత గో నీ జనార్దన్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు వెంకన్న యాదవ్ బీపేందర్ మచ్చ నాగరాజు యాదవ్ తిరుపతయ్య గౌడ్ పుట్ట వెంకన్న గౌడ్ కర్నాటి యాదగిరి అజయ్ గడ్డం శంకరయ్య భరద్వాజ్ మల్లబోయిన సతీష్ యాదవ్ చిలుకరా సతీష్ చిలక రాజు చిన్నయ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032 ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
PRAJA GONTHUKA NEWS
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష
ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక
(RNI:TGTEL/25/A1032)
తెలుగు దినపత్రిక మరియు
ప్రజా గొంతుక ఛానల్ కు
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో
జిల్లాల వారీగా
స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల
వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా
విలేకరులు కావలెను.




Cell:9948686969 ,96763 33440

# దుప్పి మాంసంపట్టివేత ఒకరిపై కేసు నమోదు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/21మండలంలోని మిట్ట గూడెం గ్రామపంచాయతీ పాయం మంగయ్య గుంపు గ్రామంలో దుప్పి మాంసం విక్రయిస్తుండగా ఓ ఇంటిపై ఫారెస్ట్ అధికారులు దాడులు నిర్వహించి దుప్పి మాంసాన్ని విక్రయిస్తున్న సప్క వీరస్వామి ని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 10 కిలోల మాంసం, దుప్పి తల, కాళ్లు స్వాధీనం చేసుకొని వీరస్వామి పై కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.ఈ దాడులలో ఎఫ్ఎస్ఓ నాగరాజు తో పాటు ఎఫ్డిఓ ధనుంజయ, బీట్ ఆఫీసర్ సునీల్ పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీసుల దాడిలో గంజాయి రవాణా గ్యాంగ్ బస్టు ఇద్దరు అరెస్ట్, ఒకరు పరారి..



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంరామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, డీసీపీ పెద్దపల్లి పి. కరుణాకర్, ఏసీపీ జి. కృష్ణ, సీఐ జి. సుబ్బారెడ్డి పర్యవేక్షణలో పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ సిబ్బందితో కలిసి గురువారం విస్తృత వెహికిల్స్ చెకింగ్ నిర్వహించారు. ఈ సమయంలో ఒక మోటార్‌సైకిల్‌పై అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు గంజాయి అమ్మడానికి వచ్చినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద 460 గ్రాముల ఎండు గంజాయి (విలువ రూ. 24,000), ఒక మోటార్‌సైకిల్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేశారు. అరెస్ట్ అయిన నిందితులు: మీసాల సిద్ధార్థ్, తాండ్ర ప్రశాంత్ పరారీలో: న్యాతరి యువకృష్ణ ఏ బన్నీ సిద్ధార్థ్ గత రెండు సంవత్సరాలుగా గంజాయి వ్యసనానికి గురై తరచూ యువకృష్ణ నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేస్తున్నాడు. ప్రశాంత్‌తో కలిసి సేవించి, మిగిలిన గంజాయిని స్కూల్, కాలేజీ విద్యార్థులకు చిన్న పాకెట్లుగా అధిక ధరలకు అమ్ముతూ డబ్బులు సంపాదించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల యువకృష్ణ నుంచి 500 గ్రాముల గంజాయి రూ.10,000కు కొనుగోలు చేసి ఓదెల ప్రాంతంలో అమ్మాలనుకుని బయలుదేరగా, పోత్కపల్లి వ్యవసాయ మార్కెట్ గోదాం సమీపంలో పోలీసుల చెకింగ్‌లో చిక్కారు.నిందితులపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతున్నట్లు సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకుని సాక్ష్యాలు స్వాధీనం చేసిన ఎస్ఐ దీకొండ రమేష్ సిబ్బందిని ఆయన అభినందించారు.

# వరి ధాన్యం కనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధి / : శాయంపేట (నవంబర్ 21) /హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని నేరేడుపల్లి, ప్రగతిసింగారం, వసంతాపూర్ మరియు కొప్పుల గ్రామాలలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు అలాగే రైతులు వరి ధాన్యం కనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ప్రైవేటు వ్యక్తులకు దళారులకు దాన్యం అమ్ముకొని మోసపోవద్దని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ ఏఎంసీ డైరెక్టర్స్ శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజు రెడ్డి , ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, కొమ్ముల భాస్కర్ కార్యకర్తలు రైతులు , ఐకెపి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.